Reg. No. H. 634 Andhra Janatha Hyderabad 4 పేజీలు 7 నయాపైసలు

ఆంధ్రజనత

సంపాదకుడు: కె.యస్. సుబ్రహ్మణ్యం

సంపుటి 4 హైదరాబాద్, గురువారం, 11-6-1959 సంచిక 8:6

ఆంధ్ర జనత
చందా వివరాలు
సంవత్సరానికి రు. 27-00
ఆరు నెలలకు రు. 14-00
మూడు నెలలకు రు. 7-00
మూడు నెలలకు ఎక్కువ చందా స్వీకరించబడదు. వి. పి. పద్ధతి లేదు.
వివరాలకు:- మేనేజర్
ఆంధ్రజనత
గాంధీభవన్, హైదరాబాద్

24 గం॥ ల అనుభవం మీకు లభించి [illegible] బాగుచేయబడును
వరి బీజము [బుడ్డ]
ఆపరేషన్ లేకుండా గ్యారంటీగా బాగు చేయబడును
రే అండ్ కో., [రిజిష్టర్డ్], దవాఖానా
నయాబస్ డిపో ఎదుట
గౌలిగూడ, హైదరాబాద్
(Khan & Sons)

కొత్తపార్టీ ఏర్పడటంవల్ల రాజకీయాలు రక్తికట్టవచ్చు

విలేఖరుల గోష్ఠిలో ప్రధాని నెహ్రూ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, జూన్ 10

కొత్తగా ఏర్పడ్డ స్వతంత్ర పార్టీ అభివృద్ధి చెందాలని కోరుతున్నానని [అక్షరాలా కాదు, రాజకీయాలు దాని వల్ల కొంత రక్తి కట్టవచ్చు కనుక] ప్రధాని శ్రీ నెహ్రూ నేడు ఇక్కడ విలేఖరుల గోష్ఠిలో అన్నారు.

రాజాజీ, మసానీ ప్రభృతులు ఏర్పడ్డ కొత్త పార్టీలోకి మీ అభిప్రాయం ఏమిటని విలేఖరులు ప్రశ్నించిన సందర్భంలో శ్రీ నెహ్రూ పై విధంగా అన్నారు.

శ్రీ నెహ్రూ ఇలా అన్నారు: "అవి అభివృద్ధి చెందాలని కోరటం తప్పించి-అక్షరాలా అలా అని కాదు. దానిమూలంగా కొత్త సంచలనం ఒకటి బైల్దేరి దేశ రాజకీయాలు రక్తికట్టవచ్చునని భావిస్తున్నాను కనుక - మరేమని అంటాను."

ప్రశ్న: కాంగ్రెస్‌లో చీలికలు వస్తాయని భావిస్తున్నారా?

శ్రీ నెహ్రూ: లేదు.

ప్రశ్న: కొత్తపార్టీని బలపరుస్తున్నారని శ్రీ జయప్రకాశ్ నారాయణ ఇటీవల విలేఖరులతో అన్నారు. అంతేగాక మీరు ఉన్నారు కాబట్టి గాని లేకపోతే కాంగ్రెస్ ఈపాటికి కన్సర్వేటివ్ పార్టీ అయి ఉండేదనికూడా ఆయన అన్నారు.

శ్రీ నెహ్రూ: అది చాలా పెద్ద కాంప్లిమెంటు దానికి నేను తగనేమో కాంగ్రెస్‌ను నేనే దోనడిపిస్తున్నానటం సరైన విషయం కాదు. కొద్దో గొప్పో కాంగ్రెస్‌పై నాప్రభావం ఉన్నమాట నిజమే కాని వ్యక్తులనీ, దానిని వేరుచేసి వారు ఎంత గొప్ప వారైనా సరే చూడటం సరియైన విషయం కాదు.

ప్రశ్న: ప్రభుత్వ నిబంధనలు ప్రకారం పెన్షనర్లు రాజకీయాల్లో పాల్గొనకూడదనే నిషేధం ఉన్నట్టు నేను అనుకొనుచున్నాను. దేశ ద్రోహకరమయిన కార్యక్రమాలైతే తప్పించి.

ప్రశ్న: రాజాజీకి కేమిసోషలిజంఅంటే ఇష్టం లేదు మీకు ఆయనకన్న శ్వేతజాతి ఇష్టం లేదు. మీ ఉభయులకీ మధ్య రాజీకి ఏదైనా అవకాశం ఉందా?

నెహ్రూ: రాజీ ఎప్పుడో కుదిరిపోయింది. ఆయనకి ఓల్డ్ టెస్ట్ మెంట్ అంటే ఇష్టం, నాకు కొత్త టెస్ట్ మెంట్ ఇష్టం [నవ్వు]

ప్రశ్న: సహకార వ్యవసాయానికి వ్యతిరేకంగా శ్రీ మసానీ ఉద్యమాన్ని లేవనెత్త బోతున్నానని అన్నాడు. ఆయన సవాలును మీరు ఏ విధంగా ఎదుర్కొదలుచుకున్నారు?

శ్రీ నెహ్రూ: కొంతకష్టం ఉన్నా అది మంచిదే. ఎందువల్లనంటే దాని మూలంగా మన ఆలోచనలో స్పష్టత కొంత తొలగిపోవచ్చు. ఆలోచించడం అంటే మనలో చాలామందికి ఈ నాడు బద్ధకం ఎక్కువ. లేనిపోని శ్రమ దేనికి అనే ఒకఅలక్ష్యంసర్వత్రా వ్యాపించి ఉన్నది. ఇట్టి పరిస్థితిలో ఒక విషయంపై జాడి ప్రారంభం కావటం చాలా మంచిదనే అనాలి. నిద్రమత్తు పోయి దాడిని ధైర్యంగా ఎదుర్కొనటానికి అదా ముందుకు వస్తారు. మసానినీ, అతని పార్టీని ఈదృష్ట్యా నేను సంతోషంగా ఆహ్వానిస్తున్నాను మసానీ భావాలు (అతనంటే అమర్యాద లేదు సుమా) భారత దేశంలో చెల్లుబడి జాతీయని నేను అనుకోను ఆ విషయంలో నాకు బాధ ఏమీ లేదు. కాని ప్రజల్ని ఆకర్షించటానికి ఇతర మార్గాలు చాలా ఉన్నాయి.

"ఒకవిషయం నాకుచాలా ఆశ్చర్యం కల్గిస్తున్నది. సహకార వ్యవసాయం అన్ని దాన్ని మేం ఏదో ప్రజల్ని మెడపట్టి నిర్బంధించి చేయించబోతున్నట్టు కొందరు మాట్లాడుతున్నారు. అది శుద్ధ తప్పు. అవిధంగా చేయటం ఎవరికీ సాధ్యంకాదు. అలా చేయటం మా అభిమతం కాకన్న విషయం అలా ఉంచి, అటువంటి పని ఇటు ప్రభుత్వ స్వరూపాన్ని, రాజ్యాంగాన్ని కూడా తలకిందులు చేయగలదు. ఇక రెండవది ఏమిటంటేసహకారవ్యవసాయాన్ని నిర్బంధించి చేయించి నట్లయితే అది ఎన్నటి విజయవంతం కాదు. శాంతిభద్రతల భంగం అన్న ఆలోచన మాకు లేదు. సహకార వ్యవసాయం లోని లాభాలను ప్రజలు గుర్తించేటట్లు చేసి ఇచ్ఛకంగా వారు దాన్ని అవలంబించేటట్లు చేయటమే మా అభిమతం.

"ఇక్కడ మాకి కార్డిన్ ప్రధాని షేక్ అబ్దుల్లాను ఆయన ఉన్నచోటకు వెళ్ళి కలుసుకొన్నాను దాదాపు రెండున్నర గంటలపాటు ఉభయులమధ్య సంభాషణలు జరిగాయి.

ప్రస్తుతం జమ్మూలో పదయాత్ర సాగిస్తున్న శ్రీ భావే తమ మకాంచేస్తున్న మ్యూజియమ్ గ్రౌండ్ ప్రాంతం నుంచి అబ్దుల్లా ఉంటున్న స్పెషల్ కాటేజీకు నడిచి వెళ్ళారు.

ఉభయులు ఏ మాట్లాడుకున్నదీ తెలియదు

శ్రీ భావే పంజాబ్‌లో పర్యటిస్తున్న సమయంలో ఆయనను కలుసుకోవాలని ఉన్నట్లు షేఖ్ నుంచే ఒక లేఖ పంపినట్టు చెప్పబడుతున్నది.

షేక్ అబ్దుల్లాతో ఆచార్య భావే సంభాషణలు

జమ్మూ, జూన్ 10

ఆచార్య వినోబా భావే నేటిఉదయం ఇక్కడ మాకి కార్డిన్ ప్రధాని షేఖ్ అబ్దుల్లాను ఆయన ఉన్నచోటకు వెళ్ళి కలుసుకొన్నారు దాదాపు రెండున్నర గంటలపాటు ఉభయులమధ్య సంభాషణలు జరిగాయి.

ప్రస్తుతం జమ్మూలో పదయాత్ర సాగిస్తున్న శ్రీ భావే తమ మకాంచేస్తున్న మ్యూజియమ్ గ్రౌండ్ ప్రాంతం నుంచి అబ్దుల్లా ఉంటున్న స్పెషల్ కాటేజీకు నడిచి వెళ్ళారు.

ఉభయులు ఏ మాట్లాడుకున్నదీ తెలియదు

శ్రీ భావే పంజాబ్‌లో పర్యటిస్తున్న సమయంలో ఆయనను కలుసుకోవాలని ఉన్నట్లు షేఖ్ నుంచే ఒక లేఖ పంపినట్టు చెప్పబడుతున్నది.

పతిత స్త్రీల సముద్ధరణ 60 శరణాలయాల స్థాపన

న్యూఢిల్లీ, జూన్ 10

క్రిందటి సంవత్సరం మే నెల నుంచి ఇప్పటి వరకు దేశం మొత్తం మీద 60 స్త్రీ శరణాలయాలు నెలకొల్పబడినట్లు నేడొక పత్రికా ప్రకటనలో వెల్లడించారు.

శరణాలయాలు దాదాపు అన్ని రాష్ట్రాలలోను నెలకొల్పారు. కాని కేంద్ర పాలిత ప్రాంతాలైన మణిపూర్, త్రిపుర, అండమాన్, నికోబార్, లక్కదీవులలో నెలకొల్ప లేదు.

పై 60 శరణాలయాలలోను మొత్తం 900 మంది స్త్రీలకు, పిల్లలకు ఆశ్రయాలు లభించింది.

క్రిందటి సంవత్సరం మే నెల నుంచి వ్యభిచార నిరోధక చట్టాన్ని దృఢంగా అమలు పరిచారు. ఈ చట్టం క్రింద దాదాపు 400 మందిని కోర్టు శిక్షించారు.

జెనీవా సమావేశంలో ప్రతిష్టంభన

బెర్లిన్‌నుంచి పశ్చిమ రాజ్యాల సేనలు ఖాళీ చేయబడాలని రష్యా కొత్త ప్రతిపాదనలు

జెనీవా, జూన్ 10

బెర్లిన్‌లో ఉన్న పశ్చిమ రాజ్యాల సేనలన్నీ ఈ యేడాది ఉపసంహరించబడాలని రష్యా కొన్ని కొత్త ప్రతిపాదనలు చేయటంతో ప్రాక్-పశ్చిమ విదేశాంగ మంత్రుల సమావేశం దాదాపు స్తంభించిపోయినట్టు నేడు ఇక్కడ వెల్లడించబడినది.

సోవియట్ విదేశాంగమంత్రి శ్రీ గ్రోమికో వాటిని నిన్నటిదినంసమావేశంలో ప్రతిపాదించారు.

కొత్తప్రతిపాదనలు ఎటువంటి "వార్నింగ్" గాని ఇవ్వకుండా చేయబడ్డాయనీ, తక్కిన రాజ్యాలవారికి అవి ఎంతమాత్రం అంగీకారమైనవి కావనీ అమెరికా ప్రతినిధి వర్గానికి సంబంధించిన ప్రతినిధి అండర్సోబెల్డింగ్ అన్నాడు.

బెల్డింగ్ ఇంకా ఇలాఅన్నాడు: ఇటువంటి ప్రతిపాదనలు పెట్టుకొని ఈ సమావేశాన్ని ఇంకా కొనసాగించటంలో అర్థంలేదు.

"పశ్చిమ రాజ్యాలవారు వాటిని [కొత్త ప్రతిపాదనలు] అంగీకరించదని తెలిసే సమావేశాన్ని భగ్నం చేయటానికి రష్యా ఈ ప్రతిపాదనలు చేసినట్టు మేం భావిస్తున్నాం."

త్రివేండ్రమ్‌లో ఉపాధ్యాయుల నిరసన ప్రదర్శనలు

త్రివేండ్రమ్, జూన్ 10

ప్రైవేట్ స్కూల్ మేనేజర్ల "స్కూళ్లు మూసివేయటం" ఉద్యమానికి నిరసనగా వెయ్యి మంది ఉపాధ్యాయులు నేటి సాయంత్రం ఇక్కడ నగర వీధులలో ఊరేగింపు జరిపారు. ఆ తర్వాత బహిరంగ సభకూడా జరిగినది. కమ్యూనిస్టు శాసనసభ్యుడు శ్రీ టి. నారాయణన్ నంబియార్ అధ్యక్షుడుగా ఇటీవల కొత్తగా ఏర్పడిన కేరళ ఉపాధ్యాయుల యునైటెడ్ ఫ్రంట్ తాలూకు త్రివేండ్రమ్ జిల్లా కమిటీ అధ్యక్షుడు ఈ ఊరేగింపు జరిగింది. బహిరంగ సభలో కేరళ విద్యాశాఖ మంత్రి శ్రీ జోసెఫ్ మడస్సేరీ ప్రసంగించారు. విద్యా చట్టాన్ని అమలు పర్చటంలో ప్రభుత్వ సహకారాన్ని సమీకరించుకోవటానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని వారికి ఆయన విజ్ఞప్తి చేశారు.

'ప్లూ' ఉధృతం

పశ్చిమ జావాలో

జకార్తా, జూన్ 10

పశ్చిమ జావానగరం బాండుంగ్‌లో ప్లూ వ్యాధి చాలా ఉధృతంగా వ్యాపిస్తోంది. జిల్లాలో దాదాపు 11,69 మందికి వ్యాధి సోకినదట. అయితే గత ఏడాది జూన్‌లో వచ్చిన ఉధృతంకంటె ఇది చాలా తక్కువే. 1958 జూన్‌లో మొత్తం 21,848 మందికి వ్యాధి సోకినది.

శ్రీశైలం, కాళహస్తి వద్ద సత్రవుల నిర్మాణం

తిరుపతి దేవస్థానం బోర్డు నిర్ణయం

తిరుమలకొండ, జూన్ 10

శ్రీశైలం, కాళహస్తి క్షేత్రాలలో యాత్రికుల సౌకర్యార్థం లక్ష రూపాయల ఖర్చుతో సత్రవులు నిర్మించటానికి తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు నేటి ఉదయం ఇక్కడ సమావేశంలో నిర్ణయించినది. శ్రీ రంగంలోని శ్రీరంగనాథస్వామి దేవాలయ పునరుద్ధరణకు నాకు 10 వేల రూపాయలు విరాళం కరపు ఉన్నాయి.

బోర్డు నిర్ణయించినది.

నేటినుంచే స్కూళ్ళ మూసివేత

మలబార్ ప్రాంతంలోని మేనేజర్ల నిర్ణయం

కాలికట్, జూన్ 10

అవకాశం ఉన్నచోట్లల్లా రేపటి నుంచే స్కూళ్ళు మూసివేయాలని మలబార్ మేనేజర్ల అసోసియేషన్ కార్యాచరణసమితి నేడు నిర్ణయించినది కేరళ విద్యాబిల్లుకు వ్యతిరేకంగా తమ కార్యక్రమాలను జూన్ 16 నాటికి ప్రైవేట్ స్కూళ్ళన్నీ మూసివేయబడేటట్టు తీర్మానం చేయాలని కూడా వారు నిర్ణయించారు.

మలబార్ కేసరిరోడ్ ప్రాంతాలలో ప్రైవేట్‌స్కూళ్ళు దాదాపు 8 వేల కరపు ఉన్నాయి.

వాణిజ్య వర్గాలలో భేదాభిప్రాయాలు

ఎర్నాకులం, జూన్ 10

కేరళ విమోచన దినం సందర్భంగా జూన్ 12 వ తేదీన జరుగనున్న హర్తాల్‌లో పాల్గొనేదీ, లేనిదీ ఎవరికి తారు నిర్ణయించుకో వచ్చునని ఎర్నాకులం వాణిజ్య మండలి తన సభ్యులందరికీ స్వేచ్ఛ ఇచ్చినది. హర్తాల్ విషయంపై సభ్యులలో భేదాభిప్రాయాలు బయలుదేరటమే దీనికి కారణం.

కేరళ ప్రతిపక్షాలకు ముస్లిమ్‌ల చేయూతా

త్రివేండ్రం, జూన్ 10

కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని రాజీనామా చేయించటానికిగానుజూన్ 12వతేదీన ప్రతిపక్షాలు తలపెట్టిన విమోచనోద్యమంలో తమ వారికి చేయూతనివ్వవలసినదిగా కేరళ ముస్లిమ్ లీగ్ అధ్యక్షుడు సయ్యద్ అబ్దుల్ రహమాన్ రాష్ట్రంలోని ముస్లిమ్ లందరికీ విజ్ఞప్తి చేశాడు.

మూసీ ప్రాజెక్టు రైతులకు ఋణ సహాయం

ఉత్పత్తిని పెంచటానికి కొత్త పథకం

నల్లగొండ, జూన్ 10

నల్లగొండ జిల్లాలో మూసీ ఇరిగేషను ప్రాజెక్టు ప్రాంతంలో సహకార సంఘాల ద్వారా రైతులకు వరపతి సౌకర్యాలు అందజేయటానికిగాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకార శాఖ ఒక పథకాన్ని తయారు చేస్తున్నది.

ప్రతి గ్రామానికి ఒక వ్యవసాయోత్పత్తి ప్రణాళికను తయారు చేసి, దానిని బట్టి ఋణ మొత్తాన్ని నిర్ణయించాలన్న ప్రాతిపదికపై పథకం తయారు చేసున్నారు. వ్యవసాయోత్పత్తి ప్రణాళిక అమలు పరచటంలో ప్రతి కుటుంబం పాల్గొంటుంది. వివిధ రూపాల్లో లభ్యమౌతున్న ఆర్థిక సహాయాన్ని సహకార సంఘాల ద్వారానే అందజేయాలన్నదే ఈ పథకం ఉద్దేశం. ప్రతి రైతు కుటుంబం గ్రామ సహకార సంఘంలో చేరేటట్టు చూడటం కూడా ఈ పథకం యొక్క లక్ష్యాలలో ఒకటి

సహకారశాఖ ఎడిషనల్ రిజిస్ట్రార్ శ్రీ ఇవి. రామరెడ్డి, డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ జి. పి. ఖురేషీతో సహా మూసీ ప్రాజెక్టు ప్రాంతంలో పర్యటించి, ఆ ప్రాంతం రైతులయొక్క అవసరాలేమిటో తెలుసుకొని వచ్చారు.

మూసీ ప్రాజెక్టు ప్రాంతంలో 83 గ్రామాలు ఉన్నవి. దీని ఆయకట్టు 83,000 ఎకరాలు.

ఈ పథకంలో మరొక విశేషం ఏమిటంటే తన వద్దగల మిగులు ధాన్యాన్ని సహకార సంఘం ద్వారా అమ్మటానికి అంగీకరిస్తేనే రైతుకు ఋణ సహాయం లభిస్తుంది ఇందుకుగాను సూర్యాపేట, మిర్యాలగూడెం, నల్లగొండ మార్కెటింగ్ సొసైటీలకు ఒక్కొక్కదానికి 50 వేల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేయదలచినది. ఈ ఏర్పాటువల్ల రైతుకు కట్టుబాటైన ధర లభించగలదు.

లావోస్ పరిస్థితిపై బ్రిటనుకు పోలెండు లేఖ

లండన్, జూన్ 10

బ్రిటన్‌కు లావోస్ గురించి పోలెండ్ నుంచి ఒక లేఖ వచ్చినట్టు విదేశాంగ కార్యాలయ ప్రతినిధి ఒకడు నేడు తెలియ జేశాడు.

పై లేఖను జెనీవాలో బ్రిటిష్ విదేశాంగ మంత్రి శ్రీ సెల్విన్ లాయిడ్‌కు అందజేసారట దానిని పరిశీలించటం జరుగుతున్నదని కూడా పై ప్రతినిధి తెలిపాడు.

(లావోస్ అంతర్జాతీయ పర్యవేక్షణ కమిషన్‌లో పోలెండ్‌కు సభ్యత్వం ఉన్నది.)

నకరికల్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాపన

హైదరాబాద్, జూన్ 10

నల్లగొండ జిల్లాలోని నకరికల్ బ్లాక్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాపించబడింది. నకరికల్ ప్రజలు దీనికి 10 వేలు విరాళం ఇచ్చారు. మొత్తం 50 గ్రామాలు దీనివల్ల లాభం పొందగలవు

హైదరాబాద్, జూన్ 10

అల్విన్ మెటల్ వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం నేడు గాంధీ భవనంలో జరిగినది.

స్యూయార్కు పత్తి

స్యూయార్క్, జూన్ 10

ప్రారంభ ధర	34.86
ముగింపు ధర	34.80

టిబెట్ పరిస్థితి ఇంకా ఆందోళన కరమే

ప్రధాని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 10

టిబెట్ పరిస్థితి దలైలామా కేగాక "మాకు"కూడా ఇంకా ఆందోళన కలిగిస్తూనే ఉన్నదని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో అన్నారు.

ప్రశ్న: మీకు తెలిసినంత వరకు దలైలామా ఏమి చెయ్యాలనుకుంటున్నారు?

సమాధానం: దలైలామా ఏమి చెయ్యాలో ఇంకా ఎక్కువ కాలం ఉండవలసి ఉంటుందనే నేను భావిస్తున్నాను.

ప్రశ్న: దలైలామాను కలుసుకొనటానికి దూతనెవరినైనా పంపవచ్చునని మీరు పార్లమెంట్‌లో చేసిన సూచనకు చైనావారు ఏమైనా సుముఖత్వం కనపరిచారా లేక ఎప్పటిలాగే మౌనం వహించారా?

సమాధానం: స్థూలంగా చెప్పాలంటే, చైనావారితో మళ్లీ ప్రసక్తి జరగలేదు మౌనం అనే అడ్డుగోడ ఉన్నమాట నిజమే కాని, అప్పుడప్పుడు గుసగుసలు వినవస్తున్నాయి.

చైనా-ఇండియా సరిహద్దుల సంబంధించి మాక్ మాహాన్ సూచించిన లేఖను గురించి చైనాను పొచ్చరించి చూశారా అని ప్రశ్నించగా, లేదని శ్రీ నెహ్రూ అన్నారు. టిబెట్ సరిహద్దులో ఈ విషయాన్ని లేవనెత్తటం అనే ప్రశ్నే కాదని శ్రీ నెహ్రూ అన్నారు.

చట్ట విరుద్ధమైన పద్ధతులకు నెహ్రూ వ్యతిరేకత

కేరళ పరిస్థితి పట్ల వైఖరి వివరణ

న్యూఢిల్లీ, జూన్ 10

చట్టబద్ధంగా ఏర్పడిన ప్రభుత్వాన్ని కూలదోయటానికి "రాజ్యాంగ విరుద్ధమైన" చర్యలను అవలంబించటాన్ని తాము అంగీకరించమని ప్రధాని నెహ్రూ నేడిక్కడ అన్నారు

ప్రతి నెలా జరిగే విలేఖరుల గోష్ఠిలో ప్రశ్నలకు సమాధానమిస్తూ శ్రీ నెహ్రూ ఒక చోట అలాటి చర్యలు అవలంబించబడితే ఇంకో చోట కూడా వాటిని అవలంబించటం న్యాయ సమ్మతమేనని అనిపిస్తుందని కూడా అన్నారు

కేరళ ప్రభుత్వాన్ని రాజ్యాంగ విరుద్ధమైన మార్గాల ద్వారా పడగొట్టటం జరిగినట్టయితే కాంగ్రెస్ ప్రభుత్వాలున్న ఇతర రాష్ట్రాలపై దాని ప్రభావం ఎలా ఉంటుందో తెలుసా అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రధాని ఇలా అన్నారు:

"అదొకపాత ప్రశ్న. నాకు సంబంధించినంతవరకు ఎక్కడైనా రాజ్యాంగరీత్యా తప్ప ఇతర కారణాలవల్ల ప్రభుత్వాలు పతనం చెందాలని నేను సూచించటం లేదు, కోరటం లేదు. ఆశించటం అంతకన్నా లేదు"

"కేరళలో కాని, మరెక్కడైనా కాని విద్యార్థులు స్కూళ్ళకు వెళ్ళకుండా పికెటింగ్ చేయటాన్ని నేను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను" అని ఆయన అన్నారు.

మూడు వాలుగు రోజుల క్రింద కేరళ గురించి తాముఒకప్రకటన ప్రచురించామని జ్ఞాపకం చేస్తూ ప్రధాని ఇలా అన్నారు: "కేరళలో ఈ ఉద్రిక్తతకు ప్రత్యక్ష కారణాలు అనబడేవి కొన్ని ఉన్నాయి. కొన్ని పరోక్షకారణాలు కూడా ఉన్నాయి. నేను పరోక్ష కారణాల గురించి ప్రస్తావించాను. రాజకీయ సంఘర్షణగా ఉండవలసిన ఈ ఉద్యమంలోకి కులతత్వం ప్రవేశించటం

విలేఖరుల గోష్ఠిలో ప్రధాని నెహ్రూ ఉద్ఘాటన

కాంగ్రెస్ ఈపాటికి కన్సర్వేటివ్ పార్టీ అయి ఉండేదనికూడా ఆయన అన్నారు.

శ్రీ నెహ్రూ: అది చాలా పెద్ద కాంప్లిమెంటు దానికి నేను తగనేమో కాంగ్రెస్‌ను నేనే దోనడిపిస్తున్నానటం సరైన విషయం కాదు. కొద్దో గొప్పో కాంగ్రెస్‌పై నాప్రభావం ఉన్నమాట నిజమే కాని వ్యక్తులనీ, దానిని వేరుచేసి వారు ఎంత గొప్ప వారైనా సరే చూడటం సరియైన విషయం కాదు.

ప్రశ్న: ప్రభుత్వ నిబంధనలు ప్రకారం పెన్షనర్లు రాజకీయాల్లో పాల్గొనకూడదనే నిషేధం ఉన్నట్టు నేను అనుకొనుచున్నాను. దేశ ద్రోహకరమయిన కార్యక్రమాలైతే తప్పించి.

ప్రశ్న: రాజాజీకి కేమిసోషలిజంఅంటే ఇష్టం లేదు మీకు ఆయనకన్న శ్వేతజాతి ఇష్టం లేదు. మీ ఉభయులకీ మధ్య రాజీకి ఏదైనా అవకాశం ఉందా?

నెహ్రూ: రాజీ ఎప్పుడో కుదిరిపోయింది. ఆయనకి ఓల్డ్ టెస్ట్ మెంట్ అంటే ఇష్టం, నాకు కొత్త టెస్ట్ మెంట్ ఇష్టం [నవ్వు]

ప్రశ్న: సహకార వ్యవసాయానికి వ్యతిరేకంగా శ్రీ మసానీ ఉద్యమాన్ని లేవనెత్త బోతున్నానని అన్నాడు. ఆయన సవాలును మీరు ఏ విధంగా ఎదుర్కొదలుచుకున్నారు?

శ్రీ నెహ్రూ: కొంతకష్టం ఉన్నా అది మంచిదే. ఎందువల్లనంటే దాని మూలంగా మన ఆలోచనలో స్పష్టత కొంత తొలగిపోవచ్చు. ఆలోచించడం అంటే మనలో చాలామందికి ఈ నాడు బద్ధకం ఎక్కువ. లేనిపోని శ్రమ దేనికి అనే ఒకఅలక్ష్యంసర్వత్రా వ్యాపించి ఉన్నది. ఇట్టి పరిస్థితిలో ఒక విషయంపై జాడి ప్రారంభం కావటం చాలా మంచిదనే అనాలి. నిద్రమత్తు పోయి దాడిని ధైర్యంగా ఎదుర్కొనటానికి అదా ముందుకు వస్తారు. మసానినీ, అతని పార్టీని ఈదృష్ట్యా నేను సంతోషంగా ఆహ్వానిస్తున్నాను మసానీ భావాలు (అతనంటే అమర్యాద లేదు సుమా) భారత దేశంలో చెల్లుబడి జాతీయని నేను అనుకోను ఆ విషయంలో నాకు బాధ ఏమీ లేదు. కాని ప్రజల్ని ఆకర్షించటానికి ఇతర మార్గాలు చాలా ఉన్నాయి.

"ఒకవిషయం నాకుచాలా ఆశ్చర్యం కల్గిస్తున్నది. సహకార వ్యవసాయం అన్ని దాన్ని మేం ఏదో ప్రజల్ని మెడపట్టి నిర్బంధించి చేయించబోతున్నట్టు కొందరు మాట్లాడుతున్నారు. అది శుద్ధ తప్పు. అవిధంగా చేయటం ఎవరికీ సాధ్యంకాదు. అలా చేయటం మా అభిమతం కాకన్న విషయం అలా ఉంచి, అటువంటి పని ఇటు ప్రభుత్వ స్వరూపాన్ని, రాజ్యాంగాన్ని కూడా తలకిందులు చేయగలదు. ఇక రెండవది ఏమిటంటేసహకారవ్యవసాయాన్ని నిర్బంధించి చేయించి నట్లయితే అది ఎన్నటి విజయవంతం కాదు. శాంతిభద్రతల భంగం అన్న ఆలోచన మాకు లేదు. సహకార వ్యవసాయం లోని లాభాలను ప్రజలు గుర్తించేటట్టు చేసి ఇచ్ఛకంగా వారు దాన్ని అవలంబించేటట్టు చేయటమే మా అభిమతం.

ముంద్రా వ్యవహారం:

రాజ్యాంగరీత్యా కూడా టి. టి. కె. బాధ్యత లేదు

న్యూఢిల్లీ, జూన్ 10

ముంద్రా వ్యవహారంలో అధికారుల ప్రవర్తనకు సంబంధించి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చేసిన సిఫార్సు అంటే తనకేమీ మోజు లేదని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ నేడు విలేఖరుల గోష్ఠిలో అన్నారు.

అయితే సంప్రదాయం, ఆచారం అనే వాటిని పాటించాలన్న ఉద్దేశంతో, దీనిని ముగింపు చేయాలన్న ఉద్దేశంతోను ప్రభుత్వం సర్వీస్ కమిషన్ సిఫారసును అంగీకరించినదని శ్రీ నెహ్రూ అన్నారు.

ముంద్రా వ్యవహారంలో మాజీ మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిపై అన్యాయంగా అపవాదు వెయ్యటం జరిగిందని శ్రీ నెహ్రూ పునరుద్ఘాటించారు. "ఇప్పటికీ ఇదే నా అభిప్రాయం" అన్నారు శ్రీ నెహ్రూ. శ్రీ టి. టి. కె. అప్పట్లో రాజ్యాంగబద్ధమైన బాధ్యత వహించవలసి వచ్చింది. కాని ఇప్పుడు అదికూడా తొలగిపోయిందని శ్రీ నెహ్రూ అన్నారు.

"ఆయన (టి. టి. కె.) కడు సమర్థుడు. ప్రభుత్వానికి ఆయన సేవ అవసరమైతే, అందుకు ఆయన అంగీకరించినట్లయితే ఆయన తిరిగి రావచ్చు" అన్నారు శ్రీ నెహ్రూ టి. టి. కె. భవితవ్యం గురించి ప్రశ్నించినప్పుడు.

ముంద్రా కాంగ్రెస్ పార్టీకి ఇచ్చిన విరాళాలకు ప్రతిఫలంగా ఈ వ్యవహారం జరిగి ఉండవచ్చునని రిచర్డ్సన్ కమిషన్ చేసిన సూచనను శ్రీ నెహ్రూ తిరస్కరించారు. "ఈ సూచన చేసినవారు, ఆయన పెద్దన్యాయమూర్తి అయినప్పటికీ అట్లే తెలియజేసారు కాదని అనవలసివస్తుంది. కాంగ్రెస్ పనులు ఏ విధంగా వ్యవహరిస్తాయో ఆయనకు ఏమీ తెలియదు. ఇదిశుద్ధ అర్థరహితమైన మాట అని అనకతప్పదు" అన్నారు శ్రీ నెహ్రూ

ప్రశ్న: ముంద్రా వ్యవహారంలో ఎవరిని తప్పులేకనుక, టి. టి. కె. మళ్ళీ తప్పారా?

సమాధానం: టి. టి. కె. మళ్ళీ రావటం అన్న ప్రశ్న లేదు. ఆయన సస్పెండ్ చెయ్యబడ్డాడా ఏమన్నా? ఆయన కడుసమర్థుడు. ప్రభుత్వానికి ఆయన అవసరంఉంటే, ఆయన ఇష్టపడితే ఆయన ప్రభుత్వంలో చేరవచ్చు

కేరళ వ్యవసాయ బిల్లు ఆమోదం

చట్టాన్ని అమలుపర్చటంలో సహకరిస్తామని ప్రతిపక్షాల హామీ

త్రివేండ్రమ్, జూన్ 10

కూలీ కనీస జీతాల పరిమితి, కౌలు నిర్ణయం, సరసమైన శిస్తు మొదలైన విషయాలకు అవకాశం కల్పిస్తూ వ్యవసాయ బిల్లును కేరళ అసెంబ్లీ నేడు (నిరవధికంగా వాయిదా పడటానికి ముందు) ఆమోదించినది.

బిల్లును విజయవంతంగా కొనసాగించినందుకు రెవెన్యూ మంత్రిణి శ్రీమతి కె. ఆర్. గౌరిని కాంగ్రెసు పి. ఎస్. పి. సభ్యులుఅభినందించారు. బిల్లులో చాలా దోషాలు ఉన్నప్పటికీ ఆచరణ విషయం సత్ఫలితానికి చాలా నవరణలు అవసరమైనప్పటికీ చట్టాన్ని అమలు పర్చటంలో తమ సహకారాన్ని అందజేస్తామని ప్రభుత్వానికి వారు హామీ ఇచ్చారు.

బిల్లుపై మొత్తం 88 రోజుల పాటు చర్చలు జరిగాయి. సభ్యులు దాదాపు 3 వేల సవరణలు స్పీకర్‌కు సమర్పించారు. వాటిలో 1085సవరణలు చర్చించబడ్డాయి. క్లాజువారీ చర్చలు దాదాపు 28 సవరణలను ప్రభుత్వం ఆమోదించినది.

నేపాల్‌కు ఇండియా సహాయం

మరింత ఎక్కువ కావాలని కోరవచ్చునట

ఖట్మాండూ, జూన్ 10

నేపాల్‌లో మూడు రోజులు పర్యటించటానికిగాను ప్రధాని శ్రీ నెహ్రూ రేపటిదినంఇక్కడికివచ్చినప్పుడు నేపాల్ ప్రధాని శ్రీ బి. పి. కొయిరాలాభారత ప్రభుత్వం నుంచే అధిక సహాయానికై ఆయనతో సంప్రదింపులు జరుపవచ్చునని నేడు ఇక్కడ తెలియ వచ్చినది.

ఎంతసహాయాన్ని కోరేదీ నేపాల్ ప్రభుత్వం ముసాయిదాగా ఒకఅంచనా తయారు చేసుకొన్నట్టుకూడా తెలుస్తున్నది. మొదటి పంచవర్ష ప్రణాళిక నిర్వహణకుగాను భారతదేశం ఇప్పటికే నేపాల్ ప్రభుత్వానికి 100 మిలియన్‌ల రూపాయలు సహాయం చేసింది.

యెమెన్‌లో పోరాటం

కైరో, జూన్ 10

యెమెన్ కొండజాతులవారికీ, ఉత్తర యెమెన్‌లోని బ్రిటిష్ సైనికులకీ మధ్య గత 48 గంటలకుంచి పోరాటం జరుగుతున్నట్టు యెమెన్ ప్రభువు ఇమామ్ ప్రతినిధి ఒకరు నేడు ఇక్కడ వెల్లడించాడు.

పశ్చిమ జావానగరం

ఖైదీ ఆత్మహత్య

హైదరాబాద్ జూన్ 10

మధ్యనిషేధరంగంకింద కమలాపురం జైలులో నిర్బంధించబడి ఉన్న కె. నారాయణ రెడ్డి అనే ఖైదీ (బుడ్డయ్యపల్లి గ్రామ వాస్తవ్యుడు) జూన్ 8వ తేదీన ఉరిపోసుకొని చనిపోయినట్టు ఇక్కడి పోలీస్ కేంద్ర కార్యాలయానికి తేలిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

విషయాన్ని దర్యాప్తు చేయవలసి రదిగా అమ్మలమడుగు సబ్-డివిజనల్ మెజిస్

వికారినామ సంవత్సరం

గురువారం, జూన్ 11, 1959

జ్యేష్ఠ శు॥ పంచమి

పంచమి రా॥ 8-47

ఆశ్లేష రా॥ 8-8

వర్జ్యం సా॥ 8-40 మొ॥ 5-18 వ॥

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబరు: 4960

గురువారం, జూన్ 11, 1959

తుంగభద్ర ప్రాజెక్టు

తుంగభద్ర ప్రాజెక్టు వ్యవహారం "అపరేషన్ జయప్రదంగానే జరిగిందికాని ప్రాణం దక్కలేదు" అన్న మోస్తరుగా ఉన్నది. ప్రాజెక్టు నిర్మాణం త్వరగానే పూర్తి అయింది. కాని ఎన్నోలక్షల ఎకరాలను సాగులోకి తేవలసిన ఈ ప్రాజెక్టు క్రింద ఇంతవరకు 1 లక్ష 22 వేల ఎకరాలకు మాత్రమే సాగులోకి వచ్చినవి. ఇంతేగాక, సవాలక్ష సమస్యలు పస్థారం కాకుండా నిలిచి ఉన్నవి. వీటి మూలంగా ఈ ప్రాజెక్టువల్ల ఆశించిన ప్రయోజనాలు సిద్ధించటం లేదు.

తుంగభద్ర ప్రాజెక్టు నిర్మాణ కృషి అడవిన కాచిన వెన్నెలలా పరిణమించటానికి ముఖ్య కారణం మైసూరు ప్రభుత్వం అనుసరిస్తున్న అసమంజస వైఖరే. ఉభయ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు అత్యున్నత స్థాయిలో గత ఫిబ్రవరిలోను, ఈ నెలారంభంలోను సమావేశాలు జరిపి, చర్చలు సాగించినప్పటికీ, దిగువ కాలవ ఆస్తి, అప్పుల విభజన సమస్య కాని, ఆలంపురం, గద్వాల తాలూకాలకు నీరు, విద్యుచ్ఛక్తి సరఫరా చేయటం విషయం కాని, ఇతర విషయాలు కాని పరిష్కారం కానేలేదు. మైసూరు ప్రభుత్వం అసలు ఆంధ్రుల హక్కుకు ఎసరు పెట్టడానికి ప్రయత్నించటం చాలా ఆశ్చర్యకరంగా ఉన్నది. ఆలంపురం, గద్వాల తాలూకాలు పూర్వం రాయచూరు జిల్లాలో ఉండేవి. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ మూలంగా ఈ రెండు తాలూకాలు ఆంధ్రప్రదేశ్‌లో చేర్చబడినవి. రాయచూర్ జిల్లాలో అంతర్భాగాలుగా అలంపురం, గద్వాల తాలూకాలలో 70,000 ఎకరాలకు నీటిపారుదల సౌకర్యం లభించగలదన్న ఉద్దేశంతోనే అవిభక్త హైదరాబాద్ ప్రభుత్వం తుంగభద్ర ప్రాజెక్టు నిర్మాణానికి అంగీకరించి, అవిభక్త మద్రాసు ప్రభుత్వంతో ఒప్పందం చేసుకొన్నది. ఇందుకు ఇప్పుడు దాఖలాలని చూపించాలని మైసూరు ప్రతినిధులు కోరటం విపరీతంగా ఉన్నది. ఉభయ రాష్ట్రాల చీఫ్ ఇంజనీర్లు ఈ విషయాన్ని మళ్ళీ పరిశీలించాలని మొన్నటి సమావేశంలో నిర్ణయించారు. చీఫ్ ఇంజనీర్ల నివేదిక అందిన తర్వాత మరీ ఉభయ ప్రభుత్వాల మధ్య అంగీకారం కుదరకపోతే, ముత్తరపువాదాన్ని కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వదిలివేయాలని కూడా నిర్ణయించారు. ఏ స్థాయిలో సమస్య పరిష్కరింపబడినప్పటికీ, కాల విలంబనం మాత్రం తగదు. కోట్లకొలది ప్రజాధనాన్ని వెచ్చించి బ్రహ్మాండమైన ప్రాజెక్టులవల్ల ప్రజలకు పూర్తి ఫలితాలు దక్కకపోతే అది దుర్వినియోగం కానేరదు. ఏది ఏమైనప్పటికీ, అలంపురం, గద్వాల తాలూకాలకు తుంగభద్ర నీరు లభించి తీరాలన్న విషయంలో రాజీకి ఆస్కారం లేదు. మరొక పద్ధతికి ఆంధ్ర ప్రభుత్వం ఎన్నటికీ అంగీకరించజాలదు, అంగీకరించరాదు.

రాజాజీ పార్టీకి భవిష్యత్తు లేదు

తఖత్‌మల్ జైన్ అభిప్రాయం

రాయ్‌పూర్, జూన్ 9

రాజాజీ ప్రభృతులు స్థాపించ తలపెట్టిన "స్వతంత్ర పార్టీ"కి భవిష్యత్తు ఉన్నట్టు తమకు తోచటం లేదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ తఖత్‌మల్ జైన్ నేడిక్కడ అన్నారు.

కన్‌స్టిట్యూటివ్, ఛాందస సిద్ధాంతాలను ఆధారం చేసుకొని ఏర్పడిన ఏ రాజకీయపార్టీ కూడాన సామాన్యాన్ని ఆకర్షింపజాలదని ఆయన అన్నారు.

సువ్యవస్థితమైన ప్రతిపక్ష పార్టీ స్థానను కాంగ్రెసు తప్పక ఆహ్వానిస్తుంది. కాని రాజాజీ పార్టీ ఏ సిద్ధాంతాలు ఆధారం చేసుకొని స్థాపించబడుతున్నదో ఆ మూల సిద్ధాంతాలే లోపభూయిష్టంగా ఉన్నాయని, ఆ పార్టీ భవిష్యత్తు అనుమానాస్పదంగానే ఉన్నదని ఆయన అన్నారు.

పైనిక ఇంజనీరింగ్ సర్వీస్

పునర్ వ్యవస్థీకరణ

కేంద్ర ఉపమంత్రి శ్రీ కొత్త రఘురామయ్యగారి ప్రకటన

హైదరాబాద్, జూన్ 9

సైనిక ఇంజనీరింగ్ సర్వీస్‌ను త్వరలో పునర్ వ్యవస్థీకరించటానికి భారత ప్రభుత్వం నిశ్చయించినట్టు కేంద్ర రక్షణ ఉపమంత్రి శ్రీ కొత్త రఘురామయ్యగారు నేడు ఇక్కడ వెల్లడించారు.

నికింద్రాబాదులో ఎమ్. ఇ. ఎస్. ఉద్యోగుల సంఘం శాఖ వార్షిక సమావేశానికి ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో శ్రీ రఘురామయ్యగారు పైవిషయాన్ని వెల్లడించారు.

అశాస్త్రీయదాయకంగా ఉన్న ప్రస్తుత విధానాన్ని మార్చటానికిగాను పునర్ వ్యవస్థీకరణ తలపెట్టబడినట్టు ఆయన వెల్లడించారు.

వ్యావహారిక లోపాలవల్ల సైనిక సిబ్బంది సంక్షేమం కోసం ప్రభుత్వం తలపెట్టిన ఎన్నో పథకాలుఅమలు జరపటంలో ఆలస్యం జరుగుతున్నదని ఆయన అన్నారు. సంహార రక్షణలో నిమగ్నులై ఉన్న మన సైనికుల కుటుంబాలు ఎన్నో నిరాశ్రయులుగా ఉండటం దురదృష్టకరమైన విషయమని శ్రీ రఘురామయ్య అన్నారు. దేశవిభజన సందర్భంలో సైనికుల పరిస్థితులలోనే ఎన్నో వాగ్దానాలు లభించిన మాట జమే, అయితే స్వాతంత్ర్యం లభించి పదేళ్ళు దాటినా సమస్యను మనం ఇంకా పరిష్కరించుకొనలేక పోవటం శోచనీయం అని ఆయన అన్నారు.

ఎమ్ ఇ.ఎస్. ఉద్యోగుల కష్టనిష్ఠురాలను గూర్చి ప్రస్తావించి, రక్షణ మంత్రిత్వశాఖ ఉద్యోగుల కోసం చేయగలిగినంత సహాయం చేయటానికి ప్రయత్నిస్తున్నదని ఆయన అన్నారు

డాక్టర్ జి.ఎస్. మేల్కొటే సమావేశానికి అధ్యక్షత వహించారు.

సిక్కులకు ఆచార్య వినోబా ఉద్బోధ

జమ్ము, జూన్ 9

గురుద్వారా వ్యవహారాలలోకి రాజకీయాలను దిగుమతి చేయరాదని ఆచార్య వినోబా భావే నేడు సిక్కులకు ఉద్బోధ చేశారు.

ప్రార్థనానంతర సమావేశంలో ప్రసంగిస్తూ మత వ్యవహారాలలో రాజకీయాలకు స్థానం లేదని ఆయన అన్నారు.

మత విషయాలపైన సిక్కులు కోర్టాడుకోవటం తమకు చాలా బాధ కలిగించినదని, పూర్తి మత సంబంధమైన వ్యవహారాలలోనైనా వారు ఐక్యంగా ఉండ వలసిన నిర్ణయాలు గైకొనాలని ఆయన సలహా ఇచ్చారు.

భారత దేశంపట్ల ఇరాక్ సుహృద్భావం

బాగ్దాద్, జూన్ 9

భారత దేశమన్నా, ఈ దేశంలో తయారైన వస్తువులన్నా ఇరాక్ ప్రభుత్వ వర్గాలలోనేమి, వాణిజ్య వర్గాలలోనేమి చాలా మంచి అభిప్రాయ మున్నదని ఇరాక్‌కు వెళ్ళినభారత వాణిజ్య ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ హోమీ ఫ్రేమ్‌జీ నేడిక్కడ అన్నారు.

స్వతంత్ర పార్టీ లక్ష్యాలు

రాజాజీ వివరణ

మద్రాస్, జూన్ 9

కాంగ్రెస్ పార్టీ దేశంలో కమ్యూనిస్టు జీవిత విధానాన్ని ప్రవేశ పెట్టడానికి ప్రయత్నిస్తున్నదని, కాంగ్రెస్ వారు, కమ్యూనిస్టులు ఇద్దరూ ఒకే కులానికి చెందిన వారని మాజీ భారత గవర్నర్ జనరల్ శ్రీ సి. రాజగోపాలాచారి నేడు అన్నారు.

కొత్తగా ప్రకటించబడిన స్వతంత్ర పార్టీ లక్ష్యాలను వివరించటానికి ఏర్పాటు చేయబడిన ఒక బహిరంగ సభలో తమిళంలో ప్రసంగిస్తూ రాజాజి పై విధంగా అన్నారు.

కమ్యూనిజాన్ని వ్యతిరేకిస్తున్నామని కాంగ్రెస్ చెప్పుకొన్నప్పటికి నిజపరిస్థితిని బట్టి చూస్తే వారు కమ్యూనిస్టు సిద్ధాంతాలను అంగీకరించారని బోధపడుతుంది అని ఆయన అన్నారు. పేదరికంలో మగ్గుతున్న ఈ దేశ ప్రజలను సంతోషపరచి, శాశ్వతంగా అధికారంలో ఉండాలనే ఆకాంక్షతో కాంగ్రెస్ వారు కమ్యూనిస్టుల కంటె తాము ఒక మెట్టు పైన ఉన్నామనిపించుకోవటానికి ప్రయత్నిస్తున్నారు. ఇప్పుడు కమ్యూనిస్టు, కాంగ్రెస్ పార్టీలు రెండూ ఒకే కులానికి చెందినవి అని ఆయన అన్నారు.

కాంగ్రెసుపార్టీ వారిలో పదవీ వ్యామోహం ఎంత పెచ్చు పెరిగిపోయిందంటే ఈనాడు కాంగ్రెసు ప్రభుత్వానికి, పార్టీకి ఎక్కడా భేదమే కనిపించటం లేదని, తమ పార్టీ ఎదురించ తలపెట్టిన అసలు అక్రమాలలో ఇది కూడా ఒకటని ఆయన అన్నారు.

సోషలిజం వల్ల ఆర్థికాభివృద్ధి సాధ్యమని ఈ దేశ ప్రజలను మభ్య పెట్టటం జరుగుతున్నదని రాజాజీ అన్నారు ఉదాహరణకు కమరాజుకు గిరిజన పరిమితి నిర్ణయించటం, మిగులు భూమిని భూవసతి లేనివారికి పంపిణీ చేయటం అనే అయోమయ పరిస్థితి ఏర్పడి, ఉత్పత్తి తగ్గిపోతుంది. అయితే అధికారంలో ఉన్న పార్టీ అభిమానం సంపాదించుకోటానికి మాత్రం ఇదొక ఉత్తమ పద్ధతి. "కాంగ్రెస్ ప్రభుత్వం సోషలిస్టు ప్రణాళికలు ప్రజలలో వర్గ ద్వేషాన్ని వృద్ధి చరుస్తున్నదని" ఆయన అన్నారు.

సహకార సేవా సంఘాలను ఎవ్వరూ ఆక్షేపించటం లేదని, కొన్నిచోట్ల అలాటి సంఘాలు ఇప్పటికే పనిచేస్తున్నాయని ఆయన అన్నారు, కాని ఈ సహకార సేవా సంఘాలను సహకార వ్యవసాయ సంఘాలుగా మార్చటాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని ఆయన అన్నారు. సహకార వ్యవసాయంవల్ల వ్యవసాయ రంగంలో నిరుద్యోగం పెరిగిపోయి, బట్టలు మిల్లులు వచ్చినందువల్ల చేనేత కార్మికుడు ఈనాడు ఎలాటి దుస్థితినైతే ఎదుర్కొంటున్నాడో, ముప్పుడు కర్షకుడు అలాటి దుస్థితినే ఎదుర్కోవలసి వస్తుందని ఆయన అన్నారు.

కొత్త పార్టీ నాయకుడుగా సామినేట్ చేయబడిన శ్రీ ఎన్. జి. రంగా ప్రసంగిస్తూ కొత్త పార్టీ "ప్రభుత్వ నిరంకుశత్వం" నుంచి ప్రజలను కాపాడటానికి కృషి చేస్తుందని అన్నారు. సోషలిజం అనే పేరుతో కాంగ్రెస్ వారు తమని "జానిసలుగా" మార్చటానికి చేస్తున్న ప్రయత్నాలను కర్షకులు సహించరని ఆయన అన్నారు. కొత్త పార్టీ పేదవారుతులు, చిన్న పారిశ్రామికులు, కార్మికులు, కర్షకుల స్వాతంత్ర్యాన్ని కాపాడటానికి ప్రయత్నిస్తుందని కూడా ఆయన అన్నారు.

మహాత్మాగాంధీజీ జీవితంపై చలన చిత్రం

కాలిఫోర్నియా చిత్ర నిర్మాణ సంస్థ సంకల్పం

లండన్, జూన్ 9

స్వర్గీయ మహాత్మాగాంధీకి జీవితాన్ని గూర్చి ఒక పూర్తి చలన చిత్రాన్ని, మరొక వార్తా చిత్రాన్ని నిర్మించాలని కాలిఫోర్నియా ఫిలిం కంపెనీ ఒకటి సంకల్పించినట్లు నేడు ఇక్కడ ప్రకటించబడినది.

బుల్వాంక్‌లోని చిత్ర నిర్మాణ సంస్థ ఉపాధ్యక్షుడు శ్రీ బర్టన్ మార్టిన్ హాంజాయి నుంచి న్యూయార్క్ వెడుతూ ఇక్కడ ఆగిన సందర్భంలో పై విషయాన్ని తెలియ జేశారు.

శ్రీ మార్టిన్ భారతీయ ఉన్నతాధికారులతో చర్చలు జరిపి వచ్చారు. భారతీయ అధికారులు తగిన సహకారం గాంధీజీ వార్త చిత్రం తీయటానికి ప్రధానమైన పాత్రగా ఉండవలసి వస్తుందని అయన అన్నారు.

ఇంత నిర్మాణం భారతదేశంలోనూ లండన్ నగరంలోనూ జరుగుతుంది.

న్యూఢిల్లీ, జూన్ 9

మేరవరం తయారు ఉత్పత్తి, ఎగుమతులను ప్రోత్సహించటానికి భారత ప్రభుత్వం తయారు పరిశ్రమకు సహాయం అందజేసే అవకాశాలున్నట్టు తెలుస్తున్నది.

ఖమ్మంలో విద్యాభివృద్ధికి 8.64 లక్షలు కేటాయింపు

ఎయిడెడ్ స్కూళ్ళను వశపరచుకునేందుకు ప్రభుత్వ నిర్ణయం

ఖమ్మం, జూన్ 10

ఖమ్మం జిల్లాలో విద్యాభివృద్ధికిగాను 1959-60 లో రు. 8.64 లక్షలను కేటాయించినట్టు జిల్లా విద్యా శాఖాధికారికి అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

ఈ సంవత్సరం 80 క్రొత్త పాఠశాలలను తెరవటానికి, విద్యా వంతులలోనిముద్యోగ సహకారణపథకం" క్రింద, మరి కొన్నిఇతర పథకాల క్రింద కలపి 84 మంది ఉపాధ్యాయులను అదనంగా నియమించటానికి నిశ్చయించబడింది. ఈ జిల్లాలో ఎయిడెడ్ జేసిన పాఠశాలలన్నింటిని ఈ సంవత్సరం ప్రభుత్వం వశపరచుకోగలదనుకూడా తెలుస్తున్నది. అంతేగాక, ఈ పథకం వర్తించగల మొత్తం 84 మాధ్యమిక ఉన్నత పాఠశాలలన్నిటిలోను పనిచేస్తున్న వారందరిని—అర్హులు, తగినవారు, సుముఖులు అయిఉన్న పక్షంలో—గవర్నమెంటు సర్వీసులోకి తీసుకుంటారని తెలుస్తున్నది.

రాష్ట్రం మొత్తంమీద 12వ స్థానంలో ప్రథమ స్థానాన్ని సాధించిన జిల్లాకు కేటాయించబడిన ఈ పథకాలు-జిల్లా అవసరాలను పూర్తిగా తీర్చగలవి కాకపోయినా, మొత్తంమీద చాలా ప్రోత్సాహకరంగా ఉన్నవని ఇక్కడి వారందరూ సంతృప్తి వెల్లడిస్తున్నారు.

హరిజన వసతి గృహాలు

ప్రభుత్వ నిర్ణయం ఉపసంహరించబడినందుకు నగర సభ హర్షం

హైదరాబాదు, జూన్ 9

హరిజన హాస్టళ్ళను స్వాధీనం చేసుకోవాలనే పూర్వ నిర్ణయాన్ని మార్చుకొనటానికి ప్రభుత్వం సంకల్పించటం పట్ల, గత శనివారంనాడు ఇక్కడ శ్రీ ఎన్. నాగప్పగారి అధ్యక్షతన సమావేశమై ఆంధ్రప్రదేశ్ సోషల్ సర్వీస్ కౌన్సిల్ ఒక తీర్మానంలో హర్షం ప్రకటించినది.

హాస్టళ్ళలో విద్యార్థులకు సక్రమంగా వసతి సౌకర్యాలు కల్పించబడినదే లేదిది పరిశీలించబడాలని కౌన్సిల్ ప్రభుత్వానికి సూచించినది.

రాష్ట్రంలో వివిధ ప్రాంతాలనుండి 150 మంది ప్రతినిధులు సమావేశానికి హాజరైనారు.

కౌన్సిల్ కార్యదర్శి శ్రీ జి. కృష్ణలాని సమావేశం ఎందుకు ఏర్పాటు చేయబడినదో వివరించారు.

శ్రీయుకులు వి. సూర్యనారాయణ, డి. సంజీవరావు, ఎమ్. వెంకటసుబ్బయ్య, ఎమ్ కె. దానం, ఎ. చలమయ్య, తదితరులుకూడా సమావేశంలో ప్రసంగించారు.

ఎల్లు ఆగస్టు నెల మొదటి వారంలో ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల మహా సభను జరపటానికి సమావేశాసన సభ్యుడు శ్రీ వేముల కూర్మయ్యగారికి అధికారం ఇచ్చినది.

భారత గ్రామంలోకి పాక్ బందిపోట్ల అక్రమ ప్రవేశం

పోలీసు కాల్పులలో ఒకని మరణం

కలకత్తా, జూన్ 9

పట్టాపూర్ అనే సరిహద్దు గ్రామంలో ఒక ధనికుని ఇంటిపై దాడి పూనుకొన్న 8 మంది సాయుధ పాకిస్తాన్ బందిపోట్లపై భారత సరిహద్దు పోలీసులు గత మంగళవారం నాడు కాల్పులు జరిపారు.

తుపాకి గుండ్లు తగిలి పడిపోయిన ఇద్దరు వ్యక్తులు అరెస్టు చేయబడినారు. వారిలోనుంచి ఒకడు తర్వాత మరణించాడు. ఇంట్లో వారెవ్వరూ గాయపడలేదు.

సంపాదకీయ లేఖలు

దివి తాలూకా మునసబుకోర్టు

ఆర్యా!

దివి తాలూకా మునసబు కోర్టు చాలా కాలంనుండి బందరులో ఉంటున్నది. దివి తాలూకా ప్రజలకిది అందుబాటులో లేదన్నది ప్రభుత్వానికి తెలుసు ఈ మునసబు కోర్టును తాలూకా ముఖ్య పట్టణమైన అవనిగడ్డకు తరలించాలని చాలా కాలంనుండి విజ్ఞప్తుల ద్వారా ఆందోళన జరిగింది; జరుగుతున్నది. మునసబు కోర్టులు ఏ తాలూకాది ఆ ముఖ్య పట్టణంలో ఉండాలని ప్రభుత్వం నిర్ణయించినది. అయినప్పటికీ దివి తాలూకా మునసబు కోర్టు విషయంలో అనవసరపు జాప్యం జరుగుతున్నది.

ఈ కోర్టును బందరునుండి అవనిగడ్డకు తరలించుటకు క్రింది కోర్టులనుండి హైకోర్టువరకుగల పరిపాలనాధికారులందరు తమ అంగీకారాన్ని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం పరిశీలనలో ఉంది.

దివి తాలూకా ప్రజలు ఎంతో కాలంనుండి ఎదురుచూస్తున్న ఈ మునసబు కోర్టు అవనిగడ్డకు తరలించుట సత్వరమే జరగాలని కోరుతూ, జూన్ 4 వ్రాసి తేదీన అవనిగడ్డలో జరిగిన సమావేశంలో తీర్మానించారు. అందులో ఒక కమిటీ ఏర్పడింది ఈ కమిటీవారు ప్రజలనుండి సంతకాలు సేకరించి, ప్రభుత్వానికి సమర్పించనున్నారు.

బందరులో ఉన్న దివి తాలూకా మునసబు కోర్టు, తాలూకా ప్రజలకు ఏ మాత్రము అందుబాటులో లేదు. దివి తాలూకానుండి బందరుకు ఎక్కువ దూరం 40 మైళ్ళు, తక్కువదూరము 10 మైళ్ళు ఉంటుంది. అందువల్ల ఒకరికి మరి మారంగాను, మరొకరికి మరి దగ్గరలోను ఉంటున్నది. అందువల్ల ప్రజలు అనేక వ్యయ ప్రయాసలకు గురికావలసి వస్తున్నది. తాలూకా ముఖ్య పట్టణము, అందరికి అందుబాటుగాను, అన్ని సౌకర్యాలుగల అవనిగడ్డలో ఈ మునసబు కోర్టు పెట్టడం ఎంతేని అవసరం. పట్టణ అభివృద్ధికి ఎంతేని తోడ్పడగలదు దివి తాలూకా ప్రజల అవసరాలను, ప్రజల ఆందోళనను, అవనిగడ్డ అభివృద్ధిని గమనించి ప్రభుత్వం సత్వరమే బందరులో ఉన్న దివి తాలూకా మునసబు కోర్టును అవనిగడ్డకు తరలించవలసిందిగా కోరుచున్నాను.

ఈ ప్రజాందోళనను ప్రభుత్వానికి నచ్చజెప్పుటకు దివి తాలూకా ప్రజాప్రతినిధులందరు సహకరించవలసిందిగా కోరుచున్నాను.

వి. ఆర్. తూమాటి, కార్యదర్శి, కృష్ణా జిల్లా సోషలిస్టుపార్టీ, అవనిగడ్డ.

జైనత్ గ్రామ దేవాలయం దుస్థితి

ఆర్యా!

ఆదిలాబాదు తాలూకా జైనత్ గ్రామములో శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయము అతిసుందరమైన రాతి కట్టడముతో నిర్మించబడి ఉన్నది. దేవాలయము యొక్క సంవత్సరాదాయము సరాసరి రెండువేలవరకుఉన్నది ఈ దేవాలయము ప్రభుత్వ అధీనములోనే ఉన్నది. దీనికి ఒక అజమాయిషీ సంఘం కూడా ఉన్నది. ఇంత ఆదాయము ఉండి కూడా దేవాలయము యిప్పుడు శిథిలావస్థలో ఉన్నది. వర్షపు నీరు అంతా స్వామి విగ్రహముపైన పడుచుంది. 1952వ సంవత్సరములో గౌరవనీయులైన మన ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు మా గ్రామమునకు ఎన్నికల సందర్భములో వచ్చినప్పుడు మేము దేవాలయ పునరుద్ధరణ గూర్చి విజ్ఞాపన పత్రం సమర్పించాము. వారు దేవాలయము అంతా చూచి దీనిపై తప్పక శ్రద్ధ తీసుకొనగలనని, సదుపాయములు కలుగు జేస్తామని వాగ్దానము చేశారు. దేవాదాయ ధర్మాదాయ శాఖాధికారి కూడా దేవాలయాన్ని గూర్చి శ్రద్ధ తీసుకొన లేకపోయారు.

ఇంత వరకు ఎటువంటి మరమ్మతు కూడా జరగ లేదు. ఇక్కడ ఇంతపెద్ద దేవాలయము ఉండి కూడా ఒక్క ధర్మశాలకూడా లేదు. మంచినీటి వసతి అంతకంటె శూన్యం, ప్రభుత్వమువారు ఈ విషయమై శ్రద్ధచూపి వెంటనే సదుపాయములు కలుగ జేయాలని ప్రజలు కోరుచున్నారు

గణపతిరావు
జైనత్ గ్రామం

జూలై నెలాఖరు నాటికి వనపర్తికి విద్యుచ్ఛక్తి సరఫరా సంభవం

హైదరాబాదు, జూన్ 10

జూలై నెలాఖరు నాటికి వనపర్తికి విద్యుచ్ఛక్తి లభించ వచ్చునని తెలుస్తున్నది.

వనపర్తిలోని పవర్ హౌసును స్వాధీనపరచుకోటానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్టు, చట్టప్రకారంఇవ్వవలసిన నోటీసుగడువుజూలై మూడవవారంతో అంతమవుతున్నట్టు తెలుస్తున్నది.

బడుగు దేశాలకు ఐక్యరాజ్య సమితి ద్రవ్య సహాయం

వివిధ దేశాల విజ్ఞప్తులను పరిశీలించటానికి ప్రత్యేక ఆర్థిక విధాన మండలి ఏర్పాటు

ఐక్యరాజ్య సమితి, [న్యూయార్క్] జూన్ 9

వివిధ దేశాల ప్రభుత్వాలు ఆర్థిక సహాయం కోసం చేసే విజ్ఞప్తులను పరిశీలించటానికిగాను ప్రత్యేక ఆర్థిక విధాన మండలిని ఏర్పాటు చేసినట్టు ఐక్యరాజ్య సమితి కార్యదర్శి శ్రీ హేమర్ షెల్డు నేడు ప్రకటించారు.

ఆర్థిక విధాన మండలికి శ్రీ హేమర్ షెల్డు అధ్యక్షులుగా వ్యవహరిస్తారు. సామాన్యంగా నెలకు ఒకసారి మండలి సమావేశమౌతుంటుంది. అసాధారణ సమస్యలు ఉద్భవించినపక్షంలో మండలి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయబడుతుంది.

బడుగు దేశాలకు ఐక్యరాజ్య సమితి సహాయం చేయటం విన్నత్వం ఉన్న కారణాన శ్రీఆర్థిక సహాయంకోసం వివిధ దేశాలు చేసే విజ్ఞప్తులను పరిశీలించటానికిగాను ఒక ప్రత్యేక సంస్థ వాంఛనీయమైనదని శ్రీ హేమర్ షెల్డు ఒక అధికార ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీ హేమర్ షెల్డు సలహాదారులలో ముఖ్యుడైన శ్రీ సి. వి. నరసింహన్‌గారిని మండలి ప్రధాన అధికారిగా ఆయన నియమించారు.

నిర్వహణ అధికారుల శాఖకు సంబంధించి ఒకేస్ అనే మరొక సంస్థకూడా స్థాపించబడినట్టు పత్రికా ప్రకటనలో పేర్కొనబడినది. వివిధ దేశాలు నిపుణుల కోసం విజ్ఞప్తి చేసినప్పుడు, స్థానికంగా వ్యక్తులకు శిక్షణ నిచ్చేటంతవరకు ఒకేస్‌నుంచి అధికారులను పంపటం జరుగుతుంది. ఈ సిబ్బందిని విలీనించుకొన్న అధికారులే వారికి వేతనాలను ఇస్తారు.

సరిహద్దు ప్రాంతాలలో నేర పరిస్థితి

భారత, పాక్ అధికారుల పరిశీలన

అమృత్‌సర్, జూన్ 9

భారత, పాకిస్తాన్ సరిహద్దు అధికారుల ఉన్నత స్థాయి సమావేశం ఈ సారి వచ్చే అక్టోబర్ నెలలో లాహోర్‌లో జరగుతుందని విశ్వసనీయంగా తెలిసినది.

గత రెండు రోజులుగా ఇక్కడ సమావేశాలు జరిపిన ఉభయ దేశాల ఉన్నతాధికారులు సరిహద్దు ప్రాంతాలలో నేర పరిస్థితిని విచారించటానికి ఎప్పటికప్పుడు సమావేశాలు జరపటానికి నిర్ణయించారు.

బ్రిటన్‌కు వలసవెళ్ళే వారిపై నిర్బంధాలు

లండన్, జూన్ 9

భారత, పాకిస్తాన్ దేశాల నుంచి బ్రిటన్‌కు వలస వచ్చే వ్యక్తులు ఊపిరితిత్తుల ఎక్స్-రే ఫొటోలను నిర్బంధంగా చూపించవలసి ఉంటుందని నేడు ఇక్కడ ఒక అధికార ప్రకటనలో సూచించబడినది.

ఇకముందు భారత, పాకిస్తాన్ దేశాలనుంచి వలస వచ్చే వారికి పాస్ పోర్టు ఇచ్చే ముందు నిర్బంధంగా ఊపిరితిత్తుల ఎక్స్-రే ఫొటోలు సంతృప్తికరంగా ఉండటం అవసరమని భారత, పాకిస్తాన్ అధికారులకు సూచించాలని కేంద్ర ఆరోగ్యమండలి వార్షిక నివేదికలో పేర్కొనబడినది.

ఉపాధ్యాయుల ఐక్య సంఘటన విజ్ఞప్తి

త్రివేంద్రం, జూన్ 9

జూన్ 12 వ తేదీనాడు జరపదలచిన హర్తాళ్‌లోకి విద్యా సంస్థలను ఈడ్చటానికి ప్రయత్నించరాదని కేరళ ఉపాధ్యాయుల ఐక్య సంఘటన రాజకీయ పార్టీలను కోరింది.

ఉపాధ్యాయుల ఐక్యసంఘటన నిన్న ఒక తీర్మానం ఆమోదిస్తూ స్కూళ్ళ ఉపాధ్యాయులు, మేనేజర్లు హర్తాళ్‌లో పాల్గొనరాదని విజ్ఞప్తి చేసింది.

రాష్ట్రంలోని వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు కలసి కమ్యూనిస్టు శాసన సభ్యుడు శ్రీ టి. సి. నారాయణన్ నంబియార్ అధ్యక్షతలో ఇటీవల ఈ సంఘటన ఏర్పరచుకొన్నాయి.

హైదరాబాద్ జూన్ 9

గత శుక్రవారంనాడు కార్మికవిద్యా కేంద్రంలో "సహకార సేద్యం" అనే విషయంపై ఇండియన్ ఎకనమిక్స్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్. వి. స్వామి ప్రసంగించారు. ప్రాంతీయ పరిపాలనాధికారి శ్రీ సయ్యద్ అలీ మహమ్మద్ మూసా కార్మిక విద్యాలకు శ్రీ స్వామిని పరిచయం చేశారు.

నకిరకల్‌లో ఆరోగ్యకేంద్రం

హైదరాబాద్, జూన్ 10

నల్లగొండజిల్లా నకిరకల్ 1 వ సైకిళ్లకు కేంద్ర కార్యస్థానంలో ఇటీవల జూన్ 10 ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తెరువబడింది. అవసరమైన సిబ్బందితో ఒక వైద్యాధికారి అక్కడ నియమించబడినారు.

పశువైద్య పాఠశాల, రాజేంద్ర నగరం హైదరాబాద్—దక్కన్

ప్రకటన

హైదరాబాద్ రాజేంద్ర నగరంలోని పశువైద్య శాస్త్రము కోర్సులో చేరుటకు ముల్కీ అభ్యర్థులనుంచి (తెలంగాణా ప్రాంతానికి చెందినవారు) దరఖాస్తులుకోరబడుతున్నవి. ఇంటర్ మీడియేట్ ఆర్ట్సు, మరియు బయాలజీ, కెమిస్ట్రీ (మెడికల్ గ్రూపు) తో సైన్సు పరీక్ష ప్యాసు అయిన అభ్యర్థులు యీ కోర్సులో చేరవచ్చును. మెట్రిక్యులేషను పరీక్షలో సైన్సు సబ్జెక్టు తీసుకొని, ఆపరీక్ష ప్యాసు అయిన వారుకూడా దరఖాస్తు పెట్టుకొనుటకు అర్హులే. ఇది రెండేండ్ల కోర్సు. 1-7-59 తేదీనాటికి 22 ఏండ్ల వయస్సుదాటిన వారూ, అదే తేదీనాటికి 17 ఏండ్ల వయస్సుకు లోబడిన వారు దరఖాస్తు పెట్టుకొనుటకు అర్హులుకారు.

రాజేంద్రనగరం పశువైద్య పాఠశాల ప్రిన్సిపాలు నుంచి దరఖాస్తులు పొందవచ్చును. ఫారాలకొరకుయాజైనయాపైనలు మనియార్డరు ద్వారా పంపాలి. మనియార్డరు కూపనులో అభ్యర్థిపూర్తి చిరునామా వ్రాయవలెను. అభ్యర్థులు తమ సొంత చిరునామా గల స్టాంపు అతికించిన కవర్లు (సైజు 9 అం. X 4 అం) కూడా పంపవలెను. నిర్ణీత ఫారాలలో దరఖాస్తులు దాఖలు చేయవలసిన ఆఖరు తేదీ జూలై 8, 1959.

రెండేళ్ళ బెయినింగును విజయవంతంగా పూర్తిచేయు అభ్యర్థులు పశు సంపద, మత్స్య పరిశ్రమ శాఖలో రూ 75-150 గ్రేడులో నియమింపబడుటకు అర్హులవుతారు.

ప్రిన్సిపాలు,
స్కూలు ఆఫ్ వేటరినరీ సైన్సు
రాజేంద్రనగరం,
హైదరాబాద్-దక్కన్.

రాష్ట్ర వార్తలు

రాష్ట్ర రెవెన్యూ మంత్రికి దరఖాస్తులు ఇవ్వదలచినవారు, ఇంటర్వ్యూలు కోరే వ్యక్తులు సచివాలయం పనిచేసే రోజుల్లో ఉదయం 10 గంటలనుంచి 11 గంటలలోగా ఆయనను దర్శించవచ్చు.

లెక్చర్ తరగతులు

ఐ. ఎ. ఎస్. మరి ఇతర పోటీ పరీక్షలకు హాజరు కాదలచిన విద్యార్థులకోసం ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో లెక్చర్ తరగతులు ఏర్పాటు చేయబడ్డాయి. వచ్చే శుక్రవారంనాడు సాయంత్రం ఆరు గంటలకు రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డిగారు తరగతులను ప్రారంభిస్తారు. మొదటి రోజున వుమెన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీ దేవి ఉపన్యసిస్తారు.

శాంతి సేవా శిబిరం

హనుమాన్ పెట్లోని శాంతిసేవా శిక్షణ శిబిరానికి సోమవారంనాడు స్వామి రామానందతీర్థ ప్రారంభోత్సవం చేశారు. ప్రభాకర్ జీ అధ్యక్షత వహించారు. సర్వోదయ కార్యాలయ కార్యదర్శి శ్రీ సి. వి. దారి శిక్షణార్థుల

అస్సాం మాండలిక పరిశోధనాలయం

న్యూఢిల్లీ, జూన్ 8

జార్హాట్‌లో అస్సాం మాండలిక పరిశోధనాలయాన్ని స్థాపించాలని నిర్ణయించారు. దీనికోసం అస్సాం ప్రభుత్వం వైజ్ఞానిక, పారిశ్రామిక సంఘానికి నూరు యెకరాల స్థలాన్ని ఉచితంగా యివ్వాలనుకుంది. మండలంలో ఉండే ముడి వస్తువులపై పరిశోధనలు చేయడం, ప్రస్తుతంఉన్న, కొత్తగా పారంభంకానున్న పరిశ్రమలకు సాయం చేయడం, ఇవి చక్కగా పని చేయడానికి తోడ్పడడమే యీ పరిశోధనాలయం ముఖ్యోద్దేశం.

ఈ కొత్తవి దేశంలో యిప్పటికే వున్న మూడు మాండలిక పరిశోధనాలయాలూ, జిల్లా పారిశ్రామిక, సాంకేతిక వస్తు ప్రదర్శనశాలా, అర్థికలిపి మొత్తం 23 జాతీయ పరిశోధనాలయాలు యిప్పుడు దేశంలో వున్నాయి. వ్యక్తిగత పంచవర్ష ప్రణాళిక ఆఖరి లోగానే యీ పరిశోధనాలయం పని ప్రారంభించవచ్చు.

1959 జూన్ 4 వ తేదీ యీ పరిశోధనాలయం [illegible] శాలలా[illegible]న్ని గూర్చి తర్జించడానికి అస్సాం మాండలిక పరిశోధనాలయం సాంకేతిక సమావేశ మైంది. దేశంలోని తక్కిన జాతీయ పరిశోధనాలయాల్లోలా యి క్కడ కూడా అన్ని యేర్పాట్లు చేస్తారు.

(శ్రీ) వి. వి. దేశపాండే విడుదల

వారణాసి, జూన్ 9

శ్రీ విశ్వనాథ దేవాలయ ఉద్యమం సందర్భంగా అరెస్టు చేయబడి, మూడు నెలల సాధారణ శిక్ష పొందిన అఖిల భారత హిందూ మహాసభ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. వి. దేశపాండే హైదరాబాద్ జైలునుంచి నేడు విడుదల చేయబడినారు.

కేరళ హర్తాళ్

దుకాణదారులకు ప్రభుత్వ రక్షణ

త్రివేండ్రం, జూన్ 9

జూన్ 12 వ తేదీనాడు దుకాణాలు తెరవదలచిన వ్యాపారస్తులకు తగు రక్షణ కల్పిస్తామని కేరళ ప్రభుత్వం నేడు హామీ ఇచ్చినది.

కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని అంతమొందించటానికి తలపెట్టిన ఉద్యమానికి ప్రారంభ సూచికంగా జూన్ 12 వ తేదీనాడు హర్తాళ్ జరపాలని కాంగ్రెస్, పి. ఎస్. పి., ముస్లింలీగ్ పార్టీల సంయుక్త స్థాయీ సంఘం నిర్ణయించిన సంగతి పాఠకులకు విదితమే.

రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడటం చాలా ముఖ్యమని, హర్తాళ్ ప్రారంభం కానున్న సమయంలో ప్రజలకు జ్ఞాపకం చేయటం అవసరమని భావిస్తున్నట్టు తెల్పుతూ ప్రభుత్వం ఒక ప్రకటన జారీ చేసింది. ఆ ప్రకటనలో ప్రజలు, అందులో ప్రత్యేకించి కాంగ్రెస్‌వారు అహింస, శాంతియుత మార్గాలను అవలంబించాలని కోరుతూ చేసిన ప్రకటనను ప్రస్తావించటం జరిగినది.

హార్వర్డ్ విశ్వవిద్యాలయానికి ఆగాఖాన్ ధనసహాయం

కేంబ్రిడ్జి, (మెసాచుసెట్స్) జూన్ 9

ఇండియా, పాకిస్తాన్, ఇరాన్, మధ్య ప్రాచ్యం, తూర్పు ఆఫ్రికా ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు 70 సంవత్సరాల్లో పాటు స్కాలర్‌షిప్పులు ఇవ్వటానికిగాను 280 లక్షల మంది ముస్లిం ప్రజల ఆధ్యాత్మిక నాయకుడు ఆగాఖాన్ హార్వర్డ్ విశ్వవిద్యాలయానికి 50 వేల డాలర్లు ధన సహాయం చేశారు.

జాతీయ కోచింగ్ సంస్థ స్థాపనకు సన్నాహాలు

న్యూఢిల్లీ, జూన్ 9

అఖిల భారత స్పోర్ట్స్ మండలి నిపార్సులను అనుసరించి భారత ప్రభుత్వం విస్తృత ప్రాతిపదికపై ఒక జాతీయ కోచింగ్ పథకాన్ని సిద్ధపరచటానికి, మంచి కోచ్‌లను సిద్ధపరచే నిమిత్తం ఒక కేంద్ర కోచింగ్ సంస్థను స్థాపించటానికి నల్గురు సభ్యులతో ఒక కమిటీని నియమించినది.

కమిటీ సభ్యుల పేర్లు ఈ విధంగా ఉన్నాయి: రాజకుమారి అమృత్ కౌర్, పాటియాలామహారాజా, ప్రొఫెసర్ ఎన్. ఎమ్. మొయినుల్‌హక్, శ్రీ జైపాల్ సింగ్.

శ్రీ ఎన్. ఎన్. వాంఛూ నాయకత్వంలో అఖిల భారత స్పోర్ట్స్ మండలి ఉప సంఘం తన నివేదికలో సిఫారసు చేసిన పద్ధతిలో ఈ కమిటీ తన పనిని కొనసాగిస్తుంది.

కేరళ కమ్యూనిస్టు పార్టీ ఆదేశం

త్రివేండ్రం, జూన్ 9

జూన్ 12వ తేదీనాడు సభలు, సమావేశాలు, ఊరేగింపులు ఏర్పాటు చేయరాదని కమ్యూనిస్టు పార్టీ తన అనుబంధ శాఖలను ఆదేశించినది.

ఒకవేళ ఆ రోజున ఏవేని కార్యక్రమాలు ఏర్పాటు చేయబడినట్టయితే వాటిని వాయిదా వేయాలని కూడా ఆదేశించినది.

జూన్ 12వ తేదీనాడు కేరళలోని ప్రతిపక్ష పార్టీలవారు "విమోచన దినం" జరపనున్నారుగనుక ఈ ఆదేశాలు జారీ చేయబడినాయని తెలుస్తున్నది.

కేరళలో ఆందోళన మద్రాసు నుంచి పోలీసు సహాయాన్ని పంపే విషయమై చర్చలు

మద్రాసు, జూన్ 9

కేరళ రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమాన్ని అణచి వేయటానికిగాను మద్రాసు పోలీసులను సహాయంగా పంపే విషయమై ఉభయ రాష్ట్రాల మధ్య చర్చలు ఇంకా కొనసాగుతున్నాయని మద్రాసు హోం మంత్రి శ్రీ ఎమ్. భక్తవత్సలం నేడు ఇక్కడ చెప్పి దించారు.

కేరళ పోలీసులకు సహాయంగా మద్రాసు ప్రభుత్వం మలబార్ పోలీసులను పంపించటానికి నిర్ణయించినట్టు ఒక పత్రిక ప్రకటించిన వార్తపై విలేఖరుల ప్రశ్నకు సమాధానంగా ఆయన పై విషయాన్ని చెప్పి దించారు.

నిజానికి మలబార్ స్పెషల్ పోలీసులు వేపా ప్రాంతంలో ఉన్నారని కూడా ఆయనఅన్నారు.

అధికాహారోత్పత్తి ఉద్యమంలో ఇతర పార్టీల సహకారం

కాంగ్రెస్ వైఖరి

న్యూఢిల్లీ జూన్ 9

అధికోత్పత్తి కార్యక్రమంలో ప్రతిపక్ష పార్టీలవారు తమకు ఎంత మాత్రం సహకారం అందజేయలేదు గనుక ఇకముందు కాంగ్రెస్ ప్రతిపక్షాల సహకారాన్ని అర్థించకుండా స్వతంత్రంగానే వ్యవహరించగలదని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆహార శాఖ కన్వీనర్ శ్రీ మనీశ్వర్‌దత్తు ఉపాధ్యాయ్ నేడిక్కడ అన్నారు.

అయినప్పటికీ ఏపార్టీ అయినా తన కార్యక్రమాలలో నిజంగా సహకరించదలచుకొని ముందుకు వచ్చినట్టయితే వారి సహాయాన్ని తప్పక స్వీకరిస్తామని కూడా ఆయన అన్నారు.

గత సెప్టెంబర్‌లో ఏర్పడిన ఈ శాఖ ఇంత వరకు నిర్వహించిన కార్యక్రమాన్ని వివరిస్తూ శ్రీ ఉపాధ్యాయ్ ప్రస్తుతం సుమారు ఆరు మంది కాంగ్రెస్ కార్యకర్తలు దేశ వ్యాప్తంగా చత స్కూల్ బరీఫ్ ఉద్యమ ప్రచారం సాగిస్తున్నారని ఆయన అన్నారు.

పాకిస్తాన్‌లో పత్తి పంట తగ్గుదల

ఇండియాపై ఆరోపణలు

కరాచీ జూన్ 9

పాకిస్తాన్‌లో ఈయేడు పత్తిపంట తగ్గిపోయినందుకు పాక్ ప్రభుత్వ భారతదేశాన్ని విమర్శిస్తున్నది.

ప్రభుత్వం జారీ చేసిన ఒక వివరణ ప్రకటనలో పంట తగ్గిపోవటానికి పశ్చిమ పాకిస్తాన్ విత్తనాలు అలికే సమయానికి నీటి సరఫరా సక్రమంగా లేకపోవటమే కారణమని తెల్పబడింది. పాక్ ప్రభుత్వం ఇంతకుపూర్వం రెండు సార్లు ఇలాటి ఆరోపణలే చేసినది. భారత ప్రభుత్వం వాటిని ఖండించినది.

14 వ సంయుక్త వారం!

వితల్ ప్రొడక్షన్స్ వారి

జయ విజయ

కృష్ణకుమారి, కాంతారావు రాజనాల

రీగల్ ఖైరతాబాద్ (Nima) | ప్రభాత్ కాచిగూడా | ప్రభాత్ ఖమ్మం | భారత్ మహబూబ్‌నగర్

—పూర్ణా రిలీజ్—

నేడేచూడండి నేడేచూడండి !!

వింటాయిన్ సెంచరీ ఫాక్స్ వారి

పేటన్ ప్లేస్

(సినిమాస్కోప్ — డిలక్స్ కలర్)

లానాటర్నర్, హోవ్ లేంజ్, లీఫిక్స్ నటించినది

ప్లాజా (PLAZA) ఫోన్: 6555 సికిందరాబాద్

ఉన్నత తరగతులకు ఎడ్వాన్స్ బుకింగ్ వగలు 11 నుంచి 1-00 వరకు, అటల సమయాలలోను. గలదు.

(Nima)

విజయవంతమైన 8వ సంయుక్త వారం!

ప్రసాద్ ఆర్టు పిక్చర్సు వారి

ఇల్లరికం

నాగేశ్వరరావు • జమున • రేలంగి • గుమ్మడి • రమణారెడ్డి • సి.యస్.ఆర్ • గిరిజ • ఆర్.నాగేశ్వరరావు

నిర్మాత: టి. ప్రకాశరావు • దర్శకత్వం: ఎ.వి.సుబ్బారావు

కమల్ హైదరాబాద్ | రాజేశ్వర్ సికిందరాబాద్ | రాజరాజేశ్వరి వరంగల్

ఆటల సమయాలు: 6-00, 9-30

(Nima) — నవయుగ విడుదల —

ఆంధ్రపత్రిక

శుక్రవారం, జూన్ 12, 1959

హైదరాబాద్ (ఎ)

405.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాత్ (గ్రా. 8.) 7-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తి రంజని 7-00 తెలుగులో వార్తలు 7-15 బర్దిలక్ష్మీనాయుడు 7-40 గాంధీ చర్చ 9-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 భగీరథీ శర్మబృందం భజన్ 8-45 ప్రసార సమాప్తి.

మ: 12-30 స్త్రీల కార్యక్రమము (హిందీ) 1-00 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి రిలే) 1-30 కిడ్, భజన్ (గ్రా. 8.) 1-50 తెలుగులో వార్తలు 2-00 వీణ: నిలయ విద్యాంసుడు 2-10 ఉర్దూలో వార్తలు 2-20 హైదరాబాద్ బి వరె 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 సాంఘీయ వార్తలు 6-15 యాక్షన్ చేసే నాటిక (ఉర్దూ) 6-45 భగీరథీ శర్మ బృందం: భజన్ 7-00 తెలుగులో వార్తలు 7-15 గాంధీ చర్చ (హిందీ) 7-30 [illegible] సంగీతం 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 లలిత్ సంగీత్ (విజయవాడ నుండి రిలే) 9-50 హిందూస్థానీ సంగీతగోష్ఠి 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

బి

43.02 మీ (7140కిలోసై)

ఉ: 6-30 హైదరాబాద్ ఎ వరె 8-45 ప్రసార సమాప్తి.

30.56 మీ (9720 కిలోసై)

మ: 12-30 లక్ష్మీనాయుడు 1-00 హైదరాబాద్ ఎ వరె 1-50 తెలుగులో వార్తలు 2-00 వీణ: నిలయ విద్యాంసుడు 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.14 మీ (4988 కిలోసై)

6-00 హైదరాబాద్ ఎ వరె 6-15 గ్రామస్థుల కార్యక్రమము, సినిమా సంగీతము: డి నాగరత్నం 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైదరాబాద్ ఎ వరె 9-15 చెడిపోయిన కొడుకు: నాటిక (విజయవాడనుండి రిలే) 9-30 హైదరాబాద్ ఎ వరె 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

857.1 మీ [840 కిలోసై]

ఉ: 6-30 శుభోదయం, ప్రసార వివరాలు 6-40 భక్తిరంజని 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ బి వరె 7-40 గాంధీ చర్చ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి.

మ: 12-30 లలిత సంగీతం (గ్రా. 8.) 1-00 కార్మికుల కార్యక్రమము 1-30 వి. కె. పట్టమ్మాళ్ (గ్రా. 8.) 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము. రంగరాట్నం 7-30 అత్తారు సోదరుల మద్రాస్ నుండి రిలే) 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 చెడిపోయిన కొడుకు: నాటిక, రచన: రజని. మూలం: ది రిటర్న్ ఆఫ్ ది ప్రొడిగల్ సన్ 9-30 లలిత సంగీతం: వి. సుబ్బలక్ష్మి 9-50 తెలుగు: వీణ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

భారత విధానాల గురించి అమెరికా ప్రజలలో ఇతోధిక అవగాహన

హార్ట్‌ఫర్డ్ [కనెక్టికట్] జూన్ 10

"భారత దేశపు విధానాలను, సిద్ధాంతాలను అమెరికాలో ప్రజలు ఇదివరకటి కంటే హెచ్చుగా గుర్తిస్తున్నారు" అని భారత రాయబారి భాగ్గా ఇటీవల హార్ట్‌ఫర్డ్ యూనివర్సిటీ విద్యార్థుల సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

భారత రాయబారి తన ప్రసంగంలో మాట్లాడుతూ గత 2 సంవత్సరాలలో భారత దేశం ఏమి సాధించింది, భవిష్యత్తులో ఏమి సాధించగోరుతున్నది వివరించారు.

భారత "స్వాతంత్ర్య ఉద్యమాన్ని" ఇతర దేశాలకు స్వేచ్ఛను ప్రసాదించిన సాంఘిక విప్లవాన్ని, దేశ విభజనానంతరం జరుగుతున్న, రాజకీయ వ్యవస్థల పరిణామాన్ని, భారత విదేశాంగ విధానాన్ని, పారిశ్రామిక అభివృద్ధికి తలపెట్టిన కార్యక్రమాలను ఆయన ప్రస్తావించారు.

భారత దేశం ప్రజాస్వామ్య పద్ధతిలో దారిద్ర్యాన్ని జయించి అభివృద్ధిచెందిన దేశంగా "ఒక్క మా ప్రజలకే గాక యావత్ఆసియా ఆఫ్రికా ప్రజలకు కూడా ఆర్థిక సౌభాగ్యం సాధించటానికి వైయక్తిక స్వేచ్ఛను అరికట్ట నక్కరలేదని రుజువు పరచిన ప్రజాస్వామ్యం" అని ఆయన అన్నారు.

కాలువ వివాదంలో ఆర్థిక పరతులు

ప్రధాన అంశాలకు భారత ప్రభుత్వం ఆమోదం

న్యూఢిల్లీ, జూన్ 10

భారత, పాకిస్తాన్ దేశాల కాలువ వివాద విషయమై ఆర్థిక సంబంధమైన పెద్ద పరతులన్నింటినీ తాము అంగీకరించామనీ, ఇందుకు సంబంధించి పూర్తిగా పరిష్కరించబడని అంశాలు ఇంకా కొన్ని ఉన్నాయనీ ప్రధాని శ్రీ నెహ్రూ నేడు ఇక్కడ విలేఖరుల గోష్ఠిలో వెల్లడించారు.

భారత దేశం అంగీకరించిన ఆర్థిక పరతులేవో వెల్లడించటానికి ఆయన నిరాకరించారు. ఈ సందర్భంలో అంశాలు వెల్లడించటం సముచితం కాదని శ్రీ నెహ్రూ అన్నారు.

పాకిస్తాన్ చెల్లించవలసిన రుణానికీ, భారతదేశం అంగీకరించిన పరతులకు ఏదైనా సంబంధం ఉన్నదా అన్న ప్రశ్నకు "లేదు; అవి వేరు" అని ఆయన సమాధానమిచ్చారు.

ఆయన ఇలా అన్నారు:

"విస్తృతమైన ఆర్థిక పరతులు అన్నీ వివరాలలోకి పోకుండా-మనం అంగీకరించాము. నిజంగా ఇది చెప్పతగ్గ విషయమే. అయితే ఇందుకు సంబంధించిన ఇంకా కొన్ని విషయాలు పూర్తిగా పరిష్కారం కాకుండామిగిలి ఉన్నాయి. ప్రపంచ బ్యాంక్ ఏర్పాటు చేసే వచ్చే సమావేశంలో వాటిపై చర్చ జరగవలసి ఉన్నది. పెద్ద చర్యనే తీసుకొన్నాం. అయితే ఏదో అంశాలు అయిపోయినదనుకోవడం తగదు.

ఆర్థిక పరతులను అంగీకరిస్తే, రాజస్థాన్ కాలువ పథకం దెబ్బతినదా అని ఒక విలేఖరి అడిగిన ప్రశ్నకు ఆయన ఇలా సమాధానం చెప్పారు.

"ఎలాగైనా రాజస్థాన్ కాలువకు ఒక సీజన్‌లో మట్టుకు పూర్తిగా నీరు లభిస్తుంది. అవతలినుంచి పూర్తి సఫలయి వచ్చే వరకు మరికొంత కాలందాకా రెండవ సీజన్‌కు కూడా నీరు లభించకపోతచ్చు. సరిగా ఎంతెంత కాలంఅంటే నేను చెప్పలేనుగానీ, రాజస్థాన్‌కు సంవత్సరం పొడవునా సఫలయిలు ఉండగలవని చెప్పగలను.

సింధూజలాల వివాద పరిష్కారానికి సంబంధించి ఎంత కాలం అనే విషయం గూర్చి వివరాల లోతికి పోవటం సబబుగాదని ఆయన అన్నారు. అయినా సహజంగా దానికి పది సంవత్సరాలు పట్టవచ్చునని, కాని ఈ గడువు వాస్తవంలోగానే మరొక ఏర్పాటు ద్వారా ఇంకా కొంత నీటి సరైన సంరక్షణం మరో ఏర్పాటు జరగవచ్చునని ఆయన అన్నారు.

అణ్వస్త్ర నిషేధ ఒప్పందం పైపర్యవేక్షణ

సభ్యుల సంఖ్య పరిమితం

విషయంతో పశ్చిమరాజ్యాల సూచన

జెనీవా, జూన్ 9

అణ్వస్త్ర నిషేధఒప్పందం జరిగిన తర్వాత పర్యవేక్షణ కేంద్రాలలో వివిధ దేశాలవారిని సభ్యులుగా నియమించాలన్న పశ్చిమరాజ్యాల ప్రతిపాదనను సూత్రప్రాయంగా ఆమోదించగలదని తెలుస్తున్నది.

అణ్వస్త్రరాజ్యాలైన బ్రిటన్, అమెరికా, రష్యా దేశస్థులేగాక ఇతర దేశాలవారికికూడా సభ్యులలో నియమించాలని పశ్చిమరాజ్యాల ప్రతినిధులు రష్యా ప్రతినిధి శ్రీ సారాస్కిన్‌కు నచ్చజెబుతున్నట్టు తెలుస్తున్నది.

అగ్ర రాజ్యత్రయ ప్రతినిధులు అణ్వస్త్ర నిషేధ సమస్యపై తిరిగి రేపు సమావేశం జరుపుతారు.

ధరవరలు

కొత్తూరు సీతయ్య గుప్త దుకాణం

ఉస్మాన్‌గంజ్, హైదరాబాద్.

బుధవారం 0-6-59

నువ్వియ్యం కొత్తది	66-0-0	74-0-0
" పాత	76-0-0	83-0-0
దొడ్డు వియ్యం	59-0-0	60-0-0
వియ్యం అక్కుళ్లు	68-0-0	64-0-0
12 నెం. వియ్యం	60-0-0	63-0-0
గొప్పె వియ్యము	57-0-0	56-0-0
తెల్ల జొన్నలు	44-8-0	45-0-0
చట్టి "	84-8-0	86-0-0
పచ్చ "	39-0-0	40-0-0
పసుపు	78-0-0	87-0-0
కందులు	66-8-0	—
ఎర్ర కందులు చి:	53-0-0	56-0-0
పెసలు	60-0-0	—
మినుములు	57-0-0	—
శనగలు	46-0-0	...
ఉలవలు	38-8-0	—
తెల్లము	67-0-0	70-0-0
మిర్చి దొ:	220-0-0	270-0-0
చింతపండు	120-0-0	150-0-0
ఉల్లిగడ్డ	17-0-0	21-12-0

జెనీవా చర్చలపై వ్యాఖ్యానించటానికి శ్రీ నెహ్రూ నిరాకరణ

న్యూఢిల్లీ, జూన్ 10

జెనీవాలో జరుగుతున్న అగ్రరాజ్య విదేశాంగ మంత్రుల సమావేశంపై వ్యాఖ్యానించటానికి ప్రధాని శ్రీ నెహ్రూ నేడిక్కడవిలేఖరుల గోష్ఠిలో నిరాకరించారు.

జెనీవా సమావేశంపై ఒక విలేఖరి ప్రశ్నకు ఆయన ఇలా సమాధానమిచ్చారు:

"జెనీవా సమావేశాన్ని గూర్చి నిజంగానే నేను చెప్పేదేమీలేదు జెనీవా చర్చలకు ఉపక్రమించేటట్టు నేనేమీ చెప్పలేనందుకు విచారిస్తున్నాను. చర్చలు ఇంకా వాని కలిగించే విషయాలను అంతకంటే చెప్పలేను.

విదేశాంగ మంత్రుల రహస్య చర్చలు

జెనీవా, జూన్ 10

జెనీవాలో విదేశాంగ మంత్రుల రహస్య చర్చలు నిన్న కూడా ప్రయోజనకరంగా జరిగాయి.

15వ బహిరంగ సమావేశంగా అగ్రరాజ్య విదేశాంగ మంత్రులు నేడు కూడా సమావేశం కానున్నారు.

బెర్లిన్ నుంచి పశ్చిమ రాజ్యాల సేనలు వెంటనే వైదొలగాలని రష్యా ఇంకా పట్టుబడుతున్నది. జర్మనీ శాంతి సంధి జరిగేవరకు బెర్లిన్ నుంచి సేనలు వదలటానికి వీలులేదని ఫ్రాన్స్ వాదిస్తున్నది.

తూర్పు జర్మనీప్రభుత్వ ప్రతినిధి వర్గం మాస్కో పర్యటన

శాంతిసంధి జరగటంలేదని మికోయాన్ ప్రకటన

మాస్కో, జూన్ 9

మాస్కో సందర్శిస్తున్న తూర్పు జర్మనీ ప్రభుత్వ ప్రతినిధివర్గం ప్రత్యేక శాంతి సంధిపై సంతకాలు చేయటానికి రాలేదని సోవియట్ ఉప ప్రధాని శ్రీ మికోయాన్ నేటి రాత్రి ఇక్కడ చెప్పి దించారు.

స్వీడిష్ జాతీయ దినోత్సవ సందర్భంగా ఇక్కడఒక సన్నాహోత్సవంలో విలేఖరుల ప్రశ్నలకు సమాధానంగా ఆయన పై విషయాన్ని తెలియజేశారు.

జెనీవాసమావేశాన్ని గూర్చి ఆయన ఇలా వ్యాఖ్యానించారు:

"హేతువాదానిదే పై చేయిగాలదని మావిశ్వాసం. పరిస్థితి ఆశాజనకంగానే ఉన్నది"

హేతువాదం గెలుస్తుందని ఎంతో కాలం రస్యాకనిపెట్టుకొని కూర్చోదని కూడా ఆయన అన్నారు.

షిల్లాంగ్, జూన్ 9

మేజర్-జనరల్ హోదా గలిగి ఉన్నట్టునటిస్తున్న వాగాపర్వత ప్రాంతీయుడొకరిని వాగ జాతి వారే అరెస్టు చేసినట్టు ఇక్కడకు నేడు వార్తలు చేరాయి.

అతని పేరు యాహీయు అంగామీ. ఎన్నో నేరాలకు ఇతడు బాధ్యుడని చెప్పబడుతున్నది. ఆ యుధాలతో అంగామీ పట్టుబడ్డాడు.

దక్షిణ అంగామీ ప్రాంతంలో ఒక చోట బస చేసినట్టు సమాచారం చేరిన వెంటనే సమీప గ్రామ రక్షక భటులు గత మూడవ నేటి అర్ధరాత్రి యాహీయూ శిబిరాన్ని చుట్టు ముట్టి అతడిని బంధించారు.

గోధుమలు	74-0-0	88-0-0
ఎర్ర గోధుమలు	66-0-0	64-00-0
కుసుమలు	67-0-0	69-0-0
నువ్వులు	103-0-0	108-0-0
ఆముదాలు	66-5-0	67-0-0
కందిపప్పు పె:	90-0-0	92-0-0
కందిపప్పు చి:	84-0-0	85-0-0
మినపపప్పు	77-0-0	78-0-0
పెసరపప్పు	84-0-0	90-0-0
శనగపప్పు	55-0-0	...
ధనియాలు	144-0-0	—
యిలాకాయ	68-0-0	78-0-0

పసిపిల్లల లివర్, స్ప్లీన్ వ్యాధులకు

జమ్మీవారి "లివర్ క్యూర్"

ప్రతి నెల కార్యక్రమం

మా శాఖాధ్యక్షుల సౌకర్యార్థం మా డాక్టర్ ఈ క్రింది స్థలములలో ప్రతి నెల సక్రమంగా నిర్ణీతమైన తారీఖులలోను, సమయాలలోను సలహా లిచ్చుటకు సిద్ధంగా ఉంటారు.

స్థలం	సమయం తేదీ	సమయం నుంచి-వరకు	అడ్రసు
తెనాలి	12	ఉ: 9-11	కన్యకా పరమేశ్వరి సత్రం
గుంటూరు	14	ఉ: 9-11	మెడికల్ స్టోర్స్, కొత్తపేట
మచిలీపట్నం	16	ఉ: 9-11	ఆనంద ఫార్మసీ, కెమిస్ట్స్, మెయిన్ రోడ్
రాజమండ్రి	19	ఉ: 9-11	ఈశ్వరదాస్ అండ్ కో, అందు కంపెనీ ఏజంట్లు: 8/101, ఇన్నీసుపేట
భీమవరం	20	ఉ: 9-11	ప్రసాద్ సన్స్ అండ్ కో, కెమిస్ట్స్
జంషెడ్‌పూర్	15	ఉ: 9-11 సా: 4-06	సిటీ కెమిస్ట్స్ సాక్షి
ఖరగ్‌పూర్	4	ఉ: 9-11 సా: 8-5	యునైటెడ్ మెడికల్ స్టోర్స్, కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్, ఎస్.టి.ఇ. (155, రైల్వే మార్కెట్

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్

శాఖలు: * 17/289, హిందీవీధి; గాంధీనగరం, బీరోహోమ్‌పేట జి. ఓ. విజయవాడ-2 * ఓరుగంటివారి వీధి, విజయనగరం సిటీ * 132/1 మహాత్మాగాంధీ రోడ్, కలకత్తా

పీపుల్స్ ట్యుటోరియల్ కాలేజ్

హెచ్. ఓ: గన్‌ఫౌండ్రీ రోడ్, హైదరాబాద్.

బి. ఓ: రాష్ట్రపతి రోడ్, టెలిఫోన్ ఎక్స్‌ఛేంజ్ ఎదుట, సికిందరాబాద్, ఫోన్: 84986.

దిగువ తెలిపిన కోర్సులకు రెగ్యులర్, పోస్టల్, ఎఫిలియేటెడ్ అభ్యర్థులకు ఈ శాలలోచే బోధన ఇవ్వబడును.

1. ఆంధ్ర, అలిఘర్, మధ్యభారత్ మెట్రిక్స్
2. అలిఘర్ పి. యు. సి., బి. ఏ., ఎమ్. ఏ.
3. మధ్యభారత్ ఇంటర్ [ఆర్ట్స్, కామర్స్] ప్రయివేటుగా వెళ్ళదలిచినవారికి ఇదే ఆఖరి సంవత్సరం.
4. ఉత్కళ బి. ఏ. [ఆర్ట్స్ మాత్రమే] ప్రయివేటుగా వెళ్ళదలిచినవారికి ఇదే ఆఖరి సంవత్సరం.
5. మెట్రిక్యులేట్లకు — ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలు.

—: స్త్రీలకు ప్రత్యేక తరగతులు :—

నమ్మకంతో వెంటనే జేరండి.

ఎస్. సుజాత్ అలీ మీర్జా బి. ఏ. (అలిఘర్); డిప్ల—ఎడ్యు: ఎమ్. ఏ [లీడ్స్] ఇంగ్లాండ్ రిటైర్డు డెప్యూటీ డి. పి. ఐ. గవర్నమెంట్, ప్రిన్సిపాల్.

సాంకేతిక విద్యాశాఖ ప్రాంతీయ ఇంజనీరింగు కళాశాల

వరంగల్లు - ఆంధ్ర ప్రదేశ్

ప్రకటన నెం. సి. ఇ. డబ్ల్యు/1/59

ఇంజనీరింగులో 5 సంవత్సరాల యేకీకృత కోర్సు మొదటి సంవత్సరంలో ప్రవేశాలు-1959-60.

సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగులో బి. ఇ. డిగ్రీకి చారిత్రిక 5 సంవత్సరాల యేకీకృత కోర్సు మొదటి సంవత్సరంలో చేరుటకు దిగువ పేర్కొన్న అర్హతలుగలఅభ్యర్థుల నుంచి దరఖాస్తులుఆహ్వానించబడుతున్నాయి.

స్థానాలు స్త్రీ పురుషులందరికీ జాతి మత కుల లేక తరగతి వివక్షత లేకుండా అందరికీ లభ్యమవుతాయి. భారత దేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు ఖచ్చితంగా యోగ్యత ప్రాతిపదికపై యెన్నబడతారు. ప్రస్తుతం కళాశాలలో మొత్తం 250 స్థానాలు వుంటాయి. అందులో సగం ఆంధ్రప్రదేశ్‌లో పుట్టినవారికి కేటాయించ బడతాయి 80 శాతం దక్షిణ ప్రాంతం (అనగా మద్రాసు, మైసూరు, కేరళ రాష్ట్రాలు)లోని రాష్ట్రాలకు అందుబాటులో వుంటాయి 20 శాతం ఆంధ్రప్రదేశ్‌తో సహా భారత దేశం అన్ని ప్రాంతాల విద్యార్థులకు అందుబాటులో వుంటాయి. 1959-60 సెషన్ 1959 జూలై నెలలో ఆరంభమవుతుంది కళాశాల సరిగ్గా యెప్పుడు తెరువబడుతుందో తరువాత ప్రకటించ బడుతుంది.

ప్రవేశానికి దరఖాస్తులను నిర్ణీత ఫారమ్‌లో పంపాలి అని స్పెషల్ ఆఫీసర్, ఇంజనీరింగు కళాశాల, వరంగల్లు-పి ఓ-ఆంధ్ర ప్రదేశ్‌వద్ద లభిస్తాయి. అందునిమిత్తం ముందుగా క్రెడు ఇండియన్ పోస్టల్ ఆర్డరు ద్వారా స్పెషల్ ఆఫీసర్, ఇంజనీరింగు కళాశాల, వరంగల్లుకి వరంగల్లు తపాలా కార్యాలయంలో ఇచ్చేలాగున ఒక రూపాయి పంపాలి. తపాలా బిళ్ళలు, మనియార్డర్లు అంగీకరించబడవు దరఖాస్తు ఫారాలను ప్రాంత మూలకంగా అడగాలి ఇలా వ్రాసి లేఖతో దరఖాస్తుదారు చిరునామా కలిగి కనీసం 9 అం. × 4 అం. కొలతలు గలిగి 15 న. పై. తపాలా బిళ్ళలు అంటించబడిన కవరు పంపించబడాలి. కవరుపై "ప్రవేశానికి దరఖాస్తు" అని వ్రాయాలి. నిర్ణీత రుసుముకై క్రాస్‌డు పోస్టల్ ఆర్డరు, తపాలా బిళ్ళలు లేక తగిన పరిమాణంలోగల కవరు వీటిలో యేది లేకపోయినా దరఖాస్తు ఫారమ్ పంపబడదు.

నిర్ణీత ఫారంలో వాటిలన్నిటిని సక్రమంగా పూర్తిచేసి దరఖాస్తులను స్పెషల్ ఆఫీసర్, ఇంజనీరింగు కళాశాల, వరంగల్లు పి ఓ, ఆంధ్ర ప్రదేశ్, చిరునామాకు 10-7-59 దాటకుండా పంపాలి. దరఖాస్తులతో పాటు, రిజిస్ట్రేషన్ రుసుం క్రింద వరంగల్లు తపాలా కార్యాలయంలో పై స్పెషల్ ఆఫీసర్‌కి చెల్లించేలా రూ. 5-లను క్రాస్‌డు ఇండియన్ పోస్టల్ ఆర్డరు ద్వారా పంపాలి. అపైన దరఖాస్తు ఫారంలో పేర్కొన్న యితర కాగితాలను కూడా పంపాలి. వాటిలో కొన్ని దరఖాస్తు ఫారంలో పంపబడతాయి. అసంపూర్

కేరళ పరిస్థితి: నెహ్రూ వైఖరి

(1వ పేజీ తరువాయి)

ప్రభుత్వాన్ని కూలద్రోయటమేనా? దానిని మీరు అంగీకరిస్తారా?

శ్రీ నెహ్రూ: ఆ, ఒకటుంది. వివిధ అభిప్రాయాలు, ఉద్దేశ్యాలుకల పార్టీలన్నీ ఉన్నాయి గనక అక్కడి పరిస్థితి ఇలా ఉందని ఇదమిద్ధంగా చెప్పలేము. కేరళ ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్న కొందరు మిన్నన్నట్టుగా నే ప్రభుత్వాన్ని పడగొడతామని అంటున్నారు. కాంగ్రెస్ వాళ్లు కాదు, ఇతరులు. వారికి సంబంధించినంతవరకు మీ విమర్శ సరిగానే ఉన్నది. అది న్యాయసమ్మతమని నేను కూడా అనను. కాని కాంగ్రెస్ వాళ్లు మాత్రం అలా ఎంతమాత్రం చేయటం లేదు.

శ్రీ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు: "అయితే గత రెండేళ్లుగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక అభిప్రాయ మేర్పడుతూ వచ్చింది. దానిని నేను సమర్థిస్తున్నానని కాదు. కాని పరిస్థితి అలాఉంది. జనాభాలో ఒక పెద్ద భాగం తమకు న్యాయం జరగటం లేదని అనుకుంటున్నారు. ఇంతకుముందు చేసిన ప్రకటనలో ప్రభుత్వాన్ని మార్చటానికి రాజ్యాంగ బద్ధమైన పద్ధతులేతప్ప లంబింగాలని నేను గట్టిగా చెప్పాను. అలా చేయకపోతే ప్రజాస్వామ్య విధానమే ఉండదు. మనట్ల సాదరంగా వ్యవహరించిన వారిపట్ల మనం అలాగే వ్యవహరించటం సులభమే. కాని మనము సరిగా చూడని వారిపట్ల మనం మర్యాదగా ప్రవర్తించటంలోనే ఉంది గొప్పతనం. తనకు నచ్చిన దాన్ని ప్రతి వాడు సహించగలడు.

ప్రశ్న: ప్రపంచవ్యాప్తంగా, కమ్యూనిజానికి వ్యతిరేకంగా రోమన్ క్యాథలిక్ వారు సాగిస్తున్న ఉద్యమంలో కేరళ ఉద్యమం కూడా ఒక భాగమని మీరు అంగీకరిస్తారా?

శ్రీ నెహ్రూ: నేను దీన్ని ప్రపంచవ్యాప్తమైనఉద్యమమని అనను. రోమన్ క్యాథలిక్ వారు కమ్యూనిజాన్ని సహించరు. కేరళలో క్యాథలిక్ సంస్థల వారు, బిషప్పులు విస్తృత ఉద్యమంలో ప్రధాన పాత్ర నిర్వహిస్తున్నమాట నిజమే. కాని కాంగ్రెస్ వారితో చేరరు. అయితే అక్కడ జరుగుతున్నది ఇలాగుంది. కాంగ్రెస్‌లో చాలా మంది క్యాథలిక్ వారు ఉన్నారు. వారు వ్యక్తిగతంగా ఆ ఉద్యమంలో పాల్గొంటున్నారు. సంస్థగా కాదు.

ఒక విలేఖరి: క్యాథలిజం, కమ్యూనిజం అనేవి రెండు సువ్యవస్థితమైన ప్రపంచ సంస్థలు. ఈ ఉద్యమంలో కాంగ్రెస్ పాల్గొనటం మంచిది కాదని నా అభిప్రాయం.

శ్రీ నెహ్రూ: నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను.

ఒక విలేఖరి: కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం అభిప్రాయాలెలాగో ఉండనివ్వండి. కేరళ కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ప్రసంగాలను బట్టి చూస్తే మాత్రం చట్టబద్ధంగా ఏర్పడిన ప్రభుత్వాన్ని కూలద్రోయటానికి జరుగుతున్న ఉద్యమాన్ని వారు బలపరుస్తున్నారని అనిపిస్తున్నది.

శ్రీ నెహ్రూ: ఉద్యమం కారణంగా పుట్టిన ఉద్రేకంలో కొందరు అలాటి ప్రసంగాలు చేసిఉండవచ్చు. కేరళ ప్రజలు, వారేపార్టీలు వారే. కాని యిండియా కాంగ్రెస్ ఉద్రేకంతో మాట్లాడుతారు, ఏదైనా రాజ్యాంగ విరుద్ధమైన పద్ధతులను నేనువ్యతిరేకిస్తున్నాను ఎంతకంటె అది ఒకచోట జరగితే మరోచోట జరగవచ్చు.

ప్రశ్న: కేరళలో కులకలహాలు ప్రారంభమయ్యే ప్రమాదమున్నదని మీరన్నారు. బలతత్వవాదులను బలపరుస్తున్న వారెవరో చెప్పగలరా?

శ్రీ నెహ్రూ: ప్రస్తుతం గోల చేస్తున్నవి నాయర్ సేవాసంఘం, క్యాథలిక్ సంస్థకలిసి.

ఒక విలేఖరి: వారు, కాంగ్రెస్ కలిసే ఉన్నారు.

శ్రీ నెహ్రూ: ఎంతమాత్రంకాదు. కొంతమంది క్యాథలిక్కులైన కాంగ్రెస్ వారు వారితో చెయుతున్నారనిమీరంటే ఒప్పుకుంటాను, లేదా ఇతర కారణాల వల్ల ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాగిస్తున్న ఉద్యమానికైనా వారి సానుభూతి లభించవచ్చు. మీరు దాన్ని, దీన్ని కలపవద్దు కాంగ్రెసేతర సంస్థ అగ్రోవును బలపరిచటంగాని, వారితో చేరటంకాని జరగటంలేదు.

ఒక విలేఖరి: పూర్వంమీరు కుల, మత సంస్థలతో సంబంధాలు పెట్టుకున్న కాంగ్రెస్ వారిని పార్టీకి రాజీనామా ఇవ్వాలని కోరారు. మరి కేరళ విషయంలో ఇప్పుడలానే ఎందుకో అనటం లేదు?

శ్రీ నెహ్రూ: మీరు అంటున్నది ఏ కుల, మత సంస్థల గురించో నాకు అర్థం కాలేదు. మీరు హిందువుగా కాని, ముస్లింగా కాని ఉండరాదని నేను ఎవ్వరైనా అనగలనా? అలా ఆదేశించబూనటం దుస్తాహసమే కాగలదు. కుల, తత్వ రాజకీయాలు పనికిరావని మాత్రమే ఆదేశించగలం.

ప్రశ్న: కేరళ ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతిలో పని చేయటంలేదని మీ అభిప్రాయమా? కమ్యూనిస్టు పార్టీ సహజస్వభావాన్నిబట్టి ప్రజాస్వామ్య పద్ధతిలో అది పనిచేయనేజాలదని మీ అభిప్రాయమా?

శ్రీ నెహ్రూ: "ఎవ్వరైనా మంచిగా ఉండలేకపోవటమనే ప్రశ్నే రాదు. కాని కమ్యూనిస్టులకు ప్రజాస్వామ్య పద్ధతి జీవితం వారికి అలవాటు లేదనే మాట నిజం కాని పరిస్థితులు మారినప్పుడు అలవాట్లు, పద్ధతులుకూడా మారుతాయి. వీటిని ఒక గీతగీసి దాంట్లోపెట్టడం కష్టం. ఇక ఇతర విషయాలకు సంబంధించినంత వరకు అక్కడ చాలా మంది తమకు అన్యాయం జరిగిందని, తమ పట్ల వివక్షత చూపబడుతుందని భావిస్తున్నారు. ప్రజాస్వామ్య నిబంధనలను బహిరంగంగా ఉల్లంఘించటం జరిగితే రాజ్యాంగరీత్యా చర్యలు తీసుకోవటానికి అవకాశముంది. కాని అలా ప్రత్యక్షంగా కనిపించకుండా జరిగే ఇతర విషయాలను ఎదుర్కొనటం కష్టం.

"ప్రత్యేక పోలీసుదళాన్ని భర్తీచేయలన్న కేరళ ప్రభుత్వ ప్రతిపాదన పై వ్యాఖ్యానం చేయమని కోరగా దాని పై ఒక అభిప్రాయం చెప్పటం కష్టమని, కొన్ని ప్రత్యేక పరిస్థితులు అది చట్టసమ్మతమే అవుతుందని ఆయన అన్నారు." మీరు ఎలా భర్తీ చేస్తూ, ఏ ఉద్దేశంతో భర్తీ చేస్తున్నారు అనే విషయాల పై దాని మంచి చెడ్డలు ఆధారపడి ఉంటాయి.

బందిపోటు దొంగ అరెస్టు

హైదరాబాద్, జూన్ 10

నాలుగేళ్ళనుంచి పోలీసులను మోసగించి తప్పించుకు తిరుగుతున్న ముఠాలను అనే 25 వళ్ళ బందిపోటు దొంగను పోలీసులు నేడు అరెస్టు చేశారు.

మీర్ చౌక్‌లో కల్లు త్రాగుతుండగా ముఠాలను మారువేషంలో ఉన్న పోలీసులు పట్టుకున్నారు.

ముఠాలు జరిపినగరాలలో 8 దొంగతనాలు చేశాడట. అఖరి దొంగతనం హైకోర్టు జడ్జి శ్రీ బాసిరెడ్డిగారి ఇంట్లో జరిగింది. మురికి పాడుదలకోసం ఏర్పాటుచేసిన గొట్టం పట్టుకొని జడ్జిగారి గదిలో ప్రవేశించి ముఠాలు గుడ్డలు, అలారం గడియారం దొంగిలించాడట. ముఠాలు దగ్గరనుంచి రెండు వేల రూపాయలు ఖరీదుచేసే వస్తువులను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటిలో కొన్నిటిని అతగాడు మార్వాడీలకు అమ్మాడు.

—న్యూ. వి.

వ్యవసాయ కార్మికుల కనీస వేతనాల సంఘం

హైదరాబాద్, జూన్ 10

వ్యవసాయ కార్మికుల కనీస వేతనాల సంఘంవారు హైదరాబాదు నుంచి జూన్ 24వ తేదీ రాత్రి 9-55 గంటలకు బయలుదేరిజూన్ 25వ తేదీఉదయం ఆదోని చేరుకుంటారుజూన్ 25వ తేదీన ఆలూరు 27న. హిందూపూర్, అనంతపురంలో, 28న. కడపలో, 30న నంద్యాలలో తమ కార్యక్రమాలను చూచుకొని 30-6-1959వ. తేదీ రాత్రి హైదరాబాదుకు తిరిగి వస్తారు.

హోం మంత్రి పర్యటన

హైదరాబాదు, జూన్ 10

రాష్ట్ర హోంశాఖమంత్రి శ్రీ ఎం. నరసింగరావు ఈ నెల 11వ తేదీ ఉ. 7-30 గంటలకు బైలుదేరి వరంగల్, మహబూబాబాద్‌లకు వెళ్తారు. జూన్ 13వ తేదీ ఉ. 10-30 గంటలకు వారు హైదరాబాదుకు తిరిగి వస్తారు.

"అమెరికా, యూరప్‌లలో నేటి డిజైనులు"

మద్రాసులో ప్రదర్శనం

మద్రాసు, జూన్ 9

"అమెరికా ఐరోపాలలో ఈ నాటి డిజైన్లు" (డిజైన్సు టుడే ఇన్ అమెరికా అండ్ యూరప్) అనే పాశ్చాత్య దేశాల వివిధ ఉపకరణాల ప్రదర్శనలను భారత ప్రభుత్వం ఆహ్వానంపైన ఇండియాలో పలుసగరాలలో ఏర్పాటుచేసే నిమిత్తమై న్యూయార్క్ మ్యూజియం ఆఫ్ మాడరన్ ఆర్ట్ హాలు వాటిని కూర్చుచేశారు.

భారతదేశంలో పారిశ్రామిక వ్యవస్థ త్వరితగతిని అభివృద్ధి చెందుతున్న ఈ రోజుల్లో, సాంకేతిక విజ్ఞానం మూలంగా ఎక్కువ అందం, మనస్సుకగల వివిధ పరికరాలను తయారుచేయ వీలవుతుందని భారతీయ ప్రజానీకానికి తెలియచెప్పటమే ఈ ప్రదర్శన ఏర్పాటు చేయటం లక్ష్యం.

పశ్చిమ రాజ్యాల సౌందర్యోపాసకళ్ళకు కట్టినట్లు చూపగల గృహోపకరణాలను ముఖ్యంగా యంత్రాలతో పెద్ద ఎత్తున తయారు చేసిన వాటిని ఇందు ప్రదర్శిస్తున్నారు.

సంప్రదాయ సిద్ధంగా సిద్ధహస్తులని పేరెన్నికకగన్న భారతీయ వస్తు నిర్మాణకళా వేత్తలు ఈ ప్రదర్శనం తిలకించి పారిశ్రామిక వ్యవస్థ అభివృద్ధి చెందుతున్న ఈనాడు ఉత్పన్నమయే అనేక సమస్యలను పరిష్కరించుకొనే మార్గాలు కనుగొనగలరని ఆశించబడుతున్నది.

భారతీయ చేతిపనులు, లఘుపరిశ్రమలు సాంకేతికంగా, అందంగా, మన్నికగా అభివృద్ధి చెంది, నాణ్యమయిన పరికరాలను భారతదేశంలోనే తయారు, విదేశాలలో కూడా ప్రసిద్ధి చెందేటట్టు చేయవచ్చును. అందుచేతనే పరికరాలను అందంగా రూపొందించటం, ఒక ముఖ్య కళగా పరిగణింపబడుతున్నది.

అంద చందాల పరికరాల సమూహాలను ఈ "డిజైన్‌టుడే ఇన్ అమెరికా అండ్ యూరప్ "ప్రదర్శన"లో చూడవచ్చును. ప్రపంచంలో వివిధప్రాంతాలలో దైనందిన ప్రయోజనాలకు పనికి వచ్చే వివిధ సామగ్రి ఇందు కానవస్తుంది.

ఈ ప్రదర్శనలోని సామాన్లలో మూడు వంతులు అమెరికా నుంచి, తక్కినవి ఐరోపాలోని వివిధ దేశాల నుంచి సేకరింపబడినవి. కుర్చీలు, బెంచీలు మొదలైన సామగ్రి, రకరకాల దీపాలు, వాట్ బాగాలు, అన్నపానీయాదులు సేవించేటందుకు ఉపయోగపడే సామానులు, ఇతర గృహోపకరణాలు, వంట సామగ్రి, ఆఫీసు పరికరాలు, పనిముట్లు, బొమ్మలు, వస్త్రాలు-ఇలా వివిధ భాగాలుగా వీటిని ప్రదర్శిస్తున్నారు.

జాతీయ లఘుపరిశ్రమల సంస్థ యాజమాన్యాన భారతదేశంలో ఈ ప్రదర్శన ఏర్పాటు చేయబడుతున్నది. భారతదేశంలో పారిశ్రామికాభివృద్ధి, ముఖ్యంగా లఘుపరిశ్రమలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఫోర్డ్ ఫౌండేషన్ ఇస్తున్న గ్రాంటుతో ఈ ప్రదర్శన జరుపబడుతుంది.

అమెరికా సమాచార కార్యాలయం వారు ఎక్కువ తీసుకువచ్చిన విశాలమైన స్టీరియోడెసిక్ డేరాలో ఈప్రదర్శనఏర్పాటు చేయబడుతున్నది. అమెరికన్ పరిశోధకుడు, వాస్తుశిల్పి బక్‌మిన్‌స్టర్ ఫుల్లర్ నిర్మించినఈగోళాకారంగల డేరాలోనే 1957 లో మద్రాసులో భారీఎత్తు ఛాయాచిత్ర సమ్మేళనం "ది ఫామిలీ ఆఫ్ మ్యాన్" ప్రదర్శింపబడినది.

ఢిల్లీ, అమృతసర్ లలో ఈ ప్రదర్శన ఏర్పాటు చేయబడి ఎంతోమంది మెప్పు పొందింది. బెంగళూరు, తిరువనంతపురం, హైదరాబాదు మొదలైన పద్నాలుగు నగరాల్లో ఈప్రదర్శన మద్రాసులో ముగిసినతర్వాత ప్రదర్శింపబడుతుంది.

జూన్ 10 వతేదీ మొదలు 30 వరకూ సౌత్ ఇండియన్ అథెలిటిక్ గ్రౌండ్స్‌లో ప్రతిరోజు మధ్యాహ్నం 3 గంటలు మొదలు రాత్రి 9 వరకూ ఈ ప్రదర్శనం చూడవచ్చును. ప్రవేశం ఉచితం

నారాయణఖేడ్ బ్లాకు భూమి విషయమై తగాదా

ఏడుగురు మృతి

పిసార్, జూన్ 10

హైదరాబాదుకు 18 మైళ్ళ దూరంలోఉన్న జహీరాబాద్ అనే గ్రామంలో ఒక భూమి బయలుపై రెండు వర్గాలమధ్య పేచీ వచ్చి, అది ఒకదానితో జరిగినకొట్టాటలో మొత్తం 7 గురు వ్యక్తులు చనిపోయారు. అనేక మందికి గాయాలు గాతలాయి.

చండిగామ్ అనే వ్యక్తి ఒక వితంతువుకు చెందిన భూమిని తన పేరిట బదిలీ చేయించుకొని, దానినిఆక్రమించుకొనేటానికి వెళ్ళినసందర్భంలో ఈ కొట్లాట జరిగినట్టు తెలుస్తున్నది. చండిగ్రామ్ పిస్టల్, తుపాకులు పట్టుకొని 12 మంది వ్యక్తులతోకలిసి అక్కడికి వెళ్ళాడట. బలరామ్ అనే ఒకవ్యక్తి అడ్డుపడగా వెంటనేఅతన్ని పిస్టల్‌తో కాల్చి చంపివేసినట్టు, దానితో కొట్లాట మరింత ఉధృతమై అవతలి పార్టీకి చెందినవారుఅయిదుగుర్ని కాల్చి చంపినట్టు తెలుస్తున్నది. గాయపడ్డవారిలో ఒకడు కొంతదూరం పరుగుత్తుకువెళ్ళి చనిపోయాడట.

పోలీసులు వెంటనే అక్కడికి వెళ్ళి పరిస్థితినిఅదుపులోకి తెచ్చారు. శవపరీక్ష నిమిత్తం మృతకళేబరాలు హిస్సార్ పట్టణానికి తీసుకురాబడ్డాయి.

ముసోరీ, జూన్ 10

దలైలామా జూన్ 20 వ తేదీన పత్రికా విలేఖరులతో గోష్ఠి జరుపుతానని ఆయన అంతరంగిక కార్యదర్శి నేడు పకటించాడు.

ఆల్విన్ మెటల్ వర్కర్స్ యూనియన్ కొత్త అధ్యక్షుని ఎన్నిక

హైదరాబాద్, జూన్ 10

ఆల్విన్ మెటల్ వర్కర్సు యూనియన్ సర్వసభ్య సమావేశం నేడిక్కడ జరిగినది. అధ్యక్షుడు శ్రీ రామస్వామికి వ్యతిరేకంగా విశ్వాస రాహిత్య తీర్మానాన్ని సభవారు ఏకగ్రీవంగా ఆమోదించారు.

సంస్థను పునరుజ్జీవింపజేయటానికి గాను అడ్‌హాక్ కమిటీ ఏర్పాటు కావాలని నిర్ణయించారు. దీనిని శ్రీ బి. ఎస్. హరిరావుగారిని అధ్యక్షుడుగా ఎన్నుకొన్నారు.

హిందీపుస్తకం జప్తు

హైదరాబాద్, జూన్ 10

డా. శ్రీరామ్‌శర్మచే వ్రాయబడి, ఖండేల్వాల్ ప్రెస్, కాస్‌గంజ్ లో ముద్రింపబడి వేదిక్ సాహిత్యప్రకాశన్ కాస్‌గంజ్, ఈటా జిల్లా, ఉత్తరప్రదేశ్ చే ప్రకటింపబడిన "శివలింగపూజారహస్య" అనే హిందీపుస్తకంలో ప్రకటించినప్పుడు భారతీయ శిక్షాస్మృతి 295 ఏ సెక్షన్ క్రింద శిక్షార్హమయిన విషయాలు వున్నకారణంగా, ఆపుస్తకం, దానిప్రతి ప్రతి, గా సప్రతులు, పునర్ముద్రణలు, అనువాదాలులేక ఆపుస్తకంలోని కొన్నిభాగాలుగల కాగితాలు సర్వం ఒప్పుకొబడినట్టు ఉత్తరాటించే ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రకటనకట ఆంధ్రప్రదేశ్ గెజిట్‌లో తిరిగి ప్రకటించబడింది.

జోగిపేట తోలు వస్తువుల సహకార సంఘం

మెదక్, జూన్ 10

జోగిపేట తోలు వస్తువుల సహకార సంఘ భవనానికి శ్రీమతి ఆర్. నేట్ ఈ నెల 4వ తేదీన శంకుస్థాపన చేసారు. భవన నిర్మాణ, సాధనసామగ్రి కొనుగోలు నిమిత్తం రాష్ట్ర ఖాదీ బోర్డు 18000రూపాయలు మంజూరు చేసినది.

హైదరాబాదు, జూన్ 10

ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ శాఖామంత్రి తమను సందర్శింపగోరినవారికి, సచివాలయంలోని వారి కార్యాలయంలో, కార్యాలయం పనిచేసేరోజుల్లో ఉదయం 10 11గంటలమధ్య ఇంటర్వ్యూలు ఇస్తారు.

కార్యాలయం మార్పు

హైదరాబాదు, జూన్ 10

హైదరాబాదు జిల్లా ప్రత్యేక సాంఘిక సేవాధికారి కార్యాలయం 1959 జూన్ 1వ తేదీనుంచి హైదరాబాదు, నారాయణగూడాలోని న్యూసైన్స్ కాలేజీకి వెనుకగల 8-5-111 సంఖ్యగల ఇంటిలోకి మార్చబడింది.

నల్లజెండాల ప్రదర్శనం

సిమ్లా, జూన్ 10

లోక్‌సభలో కమ్యూనిస్టు ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎస్. ఎ డాంగే నేటి ఉదయం ఇక్కడికి వచ్చినపుడు స్థానిక "టిబెట్ కమిటీ" వాలంటీర్లు నల్లజెండా ప్రదర్శనలు జరిపారు.

టిబెట్ వ్యవహారంపట్ల భారత కమ్యూనిస్టుపార్టీ అనుసరిస్తున్న విధానానికి నిరసనగా ఈప్రదర్శనలు జరిగాయి. రోడ్డురవాణా కార్మికుల ఫెడరేషన్ సభలో పాల్గొనటానికిగాను శ్రీ డాంగే ఇక్కడికివచ్చారు.

హైదరాబాద్, జూన్ 10

కరీంనగరం జిల్లా హుజూరాబాదు తాలూకా తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఉ. రాజన్న అనే తూకందారుకు, 13వ తేదీ వ. ఘంటే హైదరాబాదు తూనికలు, కొలమానములచట్టం నిబంధనలను ఉల్లంఘించిన నేరానికి హుజూరాబాదు మున్సిఫ్ మేజిస్ట్రేటు రూ. 25 ల జరిమానా విధించారు.

Printed and Published by Sri Jaar Sita Yudhvir at Vir Milap Press, Mukarram jahi Road Hyderabad, Editor: K. Subrahmanyam.

నేటి నుంచి ప్రారంభం

అలంకార్ -సికిందరాబాద్‌లో
సూపర్ పిక్చర్స్ వారి

ఖైదీ నెం. 911

షేక్ ముక్తార్, నందా, మహమూద్, మినూముంతాజ్, ముక్రీ, జాగీర్దార్, అచల, పిరాలాల్, డెయిసీ ఇరానీ, హోనీ ఇరానీ

దర్శకత్వం: అస్సి సంగీతం: దత్తారామ్

ఇప్పుడు విజయవంతంగా నడుస్తోంది

జమరుద్ -హైదరాబాద్
జూన్ 14 వ తేదీ వరకు 3-30 కు మాటినీ గలదు

(Trupix) — మ్యూజికల్ ఫిల్మ్స్ రిలీజ్ —

నేడే చూడండి! నేడే చూడండి!!

డీలక్స్ ఫిల్మ్స్ వారి

లాజ్ వంతి

పద్మశ్రీ నర్గీస్, బలరాజ్ సాహనీ, బేబీవాజ్, ప్రభుదళ్‌యా రాధాకిషన్, లీలామిస్రా, మనోరమ, లీలాశాస్త్రి

దర్శకత్వం నరేంద్రసూరి — సంగీతం ఎస్. డి. బర్మన్

దిల్‌షాద్ హైదరాబాద్ — అజంతా సికిందరాబాద్

అటల సమయాలు : 6-15, 9-30

(Trupix) —నవయుగ రిలీజ్—

ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్

యొక్క అనేక

మంత్రులు, కార్యదర్శులు, జడ్జీలు, ఉపసాధిమీములు, సెషన్స్ జడ్జీలు, కమిషనర్లు, కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్లు, మున్సిఫ్ లు, మేజిస్ట్రేట్ లు, తహసీల్దార్లు, సివిల్ సర్జన్లు, కంటి సర్జన్లు, మెడికల్ ఆఫీసర్లు, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్లు, కాలేజీ ప్రొఫెసరులు మరియు విద్యార్థులే కాక

దేశపు వ్యాపార వృత్తిగలవారు మరి ఇతరులు కూడా.

డాక్టర్

ఎస్.ఎమ్. లుఖ్మాన్

(కంటి చికిత్సా ప్రవీణులు)

యొక్క లాభకర సేవ, అనుభవములను ప్రశంసించివారు. మీరును మీ కంటియొక్క ఆరోగ్యతను పరీక్షించుకొనుటకు, పై డాక్టరుగారి సలహాపొందుటకుఈ క్రింది అడ్రసుకు వచ్చి సంప్రదించ గలరు:

మేనేజర్ పోరూం కార్ఖానా
హెడ్డాఫీస్
జనతా ఆప్టిక్యన్స్
టెలిఫోన్ నెం. 5141
మురళీధర్ బాగ్ లైన్
నిజాంపాహిరోడ్
బర్మాషెల్ పెట్రోల్ పంపు ఎదుట
బ్రాంచి ఆఫీసు-పాత పోరూం
సుల్తాన్ బజార్
ఫోన్ నెం 6277, హైదరాబాద్

నేడు మధ్యాహ్నం 1-15కు బహ్మాండమైన విడుదల!

శ్రవణానందకరమైన సంగీతం, మనోరంజక ప్రణయఘట్టాలు, ఒళ్లు పులకరింపజేసే సాహస కృత్యాలతో నిండిన అద్భుత వినోదాత్మక చిత్రం

భానుమతి, ఎమ్. జి. రామచంద్రన్, బి. సరోజాదేవి, వీరప్ప, నంబియార్

దీపక్ మహల్ హైదరాబాద్ — ప్యారడైజ్ (వైడ్‌స్క్రీన్) సికిందరాబాద్ — త్యగరాజ రామా వరంగల్

ఉన్నత తరగతులకు ఎడ్వాన్స్ బుకింగ్ పగలు 11 గంటలనుంచి 1 గంట వరకు. తిరిగి ఆటల సమయాలలోను గలదు.

ప్రేక్షకులు ఆటల సమయాలను గమనించండి

ప్రతిరోజు 3 ఆటలు : 1-15, 5-30, 9-45

(21-6-59 వరకు ప్రతిరోజు మ్యాటినీ)

(Trupix)